విశాలాంధ్ర

ప్రకాశం బాపట్ల

ఆదివారం 08 జూన్ 2025 8 పేజీలు epaper.visalaandhra.com

సీపీఐ జిల్లా మహాసభ విజయవంతం చేయండి

- జూలై 23న అద్దంకి పట్టణం మహాసభ
- సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ

విశాలాంధ్ర - బాపట్ల : జూలై 23వన అద్దంకి పట్టణంలో జరిగే సీపీఐ జిల్లా మహాసభను విజయవంతం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ తెలిపారు. భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ బాపట్ల నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలోలో పి జెల్ది రత్నకుమారి అధ్యక్షతన సీపీఐ జిల్లా కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బక్క వెంకట రామకృష్ణారెడ్డి కామ్రేడ్ జేబీ శ్రీధర్‌కి సంతాప తీర్మానాన్ని ప్రవేశ పెట్టిగా సిపిఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ రాజకీయ రిపోర్టు ఇచ్చారు. ఈ సందర్భంగా సింగరకొండ మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాలు పూర్తి చేసిన సందర్భంగా జరుగుతున్న మహాసభలను జయప్రదం చేయాలని అన్నారు. జిల్లా మహాసభ జూలై 23న అద్దంకి పట్టణంలో జరుగుతుందని రాష్ట్ర మహాసభ ఆగస్టు 23న ఒంగోలు పట్టణంలో జరుగుతుందని తెలిపారు. గ్రామ మండల పట్టణ నియోజకవర్గ మహాసభలను పూర్తి చేసుకోవాలని నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ మహాసభ జూలై 5న, కర్లపాలెం మండల మహాసభ జూన్ 27న , బాపట్ల రూరల్ మండల మహాసభ చుండురుపల్లి గ్రామంలో జూన్ 21న, బాపట్ల పట్టణ మహాసభ జూన్ 23న జరుగుతుందని నాయకులకు కార్యకర్తలకు తెలిపారు. గ్రామ శాఖ మహాసభలన్నిటిని దిగ్విజయంగా పూర్తి చేసుకొని మండల నియోజకవర్గ, పట్టణ, మహాసభలు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మామిడి బత్తుల అశోక్, ముత్తిరెడ్డి శ్రీనివాస్, అంజిరెడ్డి, ముత్తిరెడ్డి నాగేశ్వరరావు, కాగిత ప్రశాంత్ రాజు,వేణుగోపాలరావు పోలి రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, బిజిలిబాబు తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో బక్రీద్

విశాలాంధ్ర-మార్కాపురం : త్యాగాలకు దానధర్మాలకు ప్రతీక అయిన బక్రీద్ పర్వదినాన్ని శనివారం ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. ఈ వేడుకల్లో ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డితో పాటు పలువురు హాజరై ముస్లిం సోదరులకు ఈద్ ముబారక్ తెలిపారు. ఈ సందర్భంగా కందుల మాట్లాడుతూ అల్లా కృప వలన సమాజం శాంతి, సౌభ్రాతృత్వాలతో ఉండాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు.

బక్రీద్ పర్వదినం

విశాలాంధ్ర-గిద్దలూరు : ముస్లిం సోదరుల పవిత్ర బక్రీద్ పర్వదినం సందర్భంగా గిద్దలూరు పట్టణం, కొంగలవీడు రోడ్డులోని ఈద్గా మైదానంలో జరిగిన పవిత్ర ప్రార్థన కార్యక్రమంలో ఏపీ పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సభ్యులు మరియు గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి పాల్గొని వారితో కలిసి ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హజ్రత్ ఇబ్రహీం త్యాగనిరతికి ప్రతీకగా నిర్వహించుకునే బక్రీద్ త్యాగ బుద్ధిని, నిజమైన భక్తిప్రపత్తులు కలిగి ఉన్నవారే దైవకృపకు పాత్రులు అవుతారు అనే సూక్తిని బక్రీద్ మనకు తెలియజేస్తుందని, నేటి ఆధునిక కాలంలో సాటి మనిషిని - మిగతా 2 లో

బర్లీ రైతుల్లో మనో ధైర్యం నింపిన ప్రభుత్వం

- పొగాకు కొనుగోలును లాంఛనంగా ప్రారంభించిన ప్రభుత్వం
- పర్చూరు ఏఎంసీ యార్డ్‌లో తొలి కొనుగోలు చేసిన మార్క్ ఫెడ్
- ఎమ్మెల్యే ఏలూరికి జేజేలు పలుకుతున్న అన్నదాతలు
- ఏలూరి కృషి ఫలించింది : మార్క్ ఫెడ్ డిఎం కరుణశ్రీ

విశాలాంధ్ర - పర్చూరు : నల్లబర్లీ పొగాకు రైతుల్లో ప్రభుత్వం ధైర్యాన్ని నింపింది. శనివారం పర్చూరు మార్కెట్ యార్డులో నల్లబర్లీ పొగాకు కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసి రాష్ట్ర ప్రభుత్వం మార్క్‌ఫెడ్ ద్వారా తొలి కొనుగోలుకు శ్రీకారం చుట్టింది. పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు కృషి ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకొని ఎట్టకేలకు నల్లబర్లీ కొనుగోలుకు చర్యలు చేపట్టింది. ప్రభుత్వం ఈనెల 14,15 నుంచి మార్క్ ఫెడ్ ద్వారా అన్నిచోట్ల ఒకేరోజు కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని నిర్ణయించినప్పటికీ శుభ ముహూర్తం లేకపోవడంతో శనివారం శు భముహూర్తాన కొనుగోలుకు శ్రీకారం చుట్టింది.

ఎక్కడికక్కడే కొనుగోలు కేంద్రాలు :

ప్రైవేటు కంపెనీలు కొనుగోలుకు ముందుకు రాక,సరైన ధర లేక రైతుల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. రైతుల సమస్యను దృష్టిలో ఉంచుకొని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు రైతుల ఇబ్బందులను పలుమార్లు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లారు. సమస్య తీవ్రతను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, వ్యవసాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ రాజశేఖర్, కమిషనర్ ఢిల్లీరావులకు పొగాకు రైతుల కష్టాలను విన్నవించారు. క్షేత్ర స్థాయిలో రైతులు ఇబ్బందులను రాష్ట్ర అధికారులు స్వయంగా తెలుసుకున్నారు. ఎమ్మెల్యే ఏలూరి విజ్ఞప్తిని దృష్టిలో ఉంచుకొని పలు కంపెనీలతో సమీక్ష సమావేశాలు నిర్వహించారు.ఎక్కడా పురోగతి లేకపోవడంతో మరలా ప్రభుత్వానికి సమస్య తీవ్రత, రైతుల పరిస్థితిని వివరించారు. దీంతో ముఖ్యమంత్రి ప్రభుత్వమే పొగాకును కొనుగోలు చేసేందుకు క్యాబినెట్లో కీలక నిర్ణయం తీసుకున్నారు. మార్క్ ఫెడ్ ద్వారా ప్రభుత్వమే పొగాకును కొనుగోలు చేయాలని కీలక నిర్ణయం తీసుకుంది. దీనిలో భాగంగా పొగాకు తొలి కేంద్రాన్ని పర్చూరు - మిగతా 2 లో

గ్రామాల అభివృద్ధికి సహకరించాలని వినతి

విశాలాంధ్ర - నిజాంపట్నం : నిజాంపట్నం పంచాయతీ పరిధి లోని గ్రామాల అభివృద్ధికి సహకారం అందించాలని కోరుతూ రేపల్లెలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా గ్రీవెన్స్ కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్‌కు రాష్ట్ర అగ్నికుల క్షత్రియ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ బొమ్మిడి రామకృష్ణ వినతి పత్రం అంద జేశారు. ప్రధానంగా నిజాం పట్నం పంచాయతీ పరిధిలోని గ్రామాలలో పూర్తి స్థాయి సీసీ రోడ్ల నిర్మాణం, తాగు నీటి కొరకు పైప్ లైన్లు, కుళాయిలు ఏర్పాటు నిధులు మంజూరు చేయించాలని మంత్రి అనగాని సత్యప్రసాద్‌ను బొమ్మిడి రామకృష్ణ కోరారు. దీంతో స్పందించిన మంత్రి నిజాంపట్నం పంచాయతీ పరిధిలోని గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తానని, దానికి సంబంధించి నిధుల మంజూరుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చినట్లు బొమ్మిడి రామకృష్ణ తెలిపారు.

మ్యానువల్ కౌన్సిలింగ్ నిర్వహించాలి

విశాలాంధ్ర - బేస్తవారిపేట : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖ అధికారులు ఇచ్చిన హామీకి భిన్నంగా బదిలీ కౌన్సిలింగ్‌లో ఎస్జీటీలకు వెబ్ కౌన్సిలింగ్ నిర్వహించడానికి పూనుకున్నారని, దీనికి వ్యతిరేకంగా ఉపాధ్యాయ బదిలీల ప్రక్రియను ఇచ్చిన హామీ ప్రకారం సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు మ్యానువల్ కౌన్సిలింగ్ నిర్వహించాలని డిమాండ్ చేస్తూ మండల యూటీఎఫ్ శాఖ ఆధ్వర్యంలో శనివారం స్థానిక ఎంఈఓ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివారం ఒంగోలులో జరిగే డీఈఓ కార్యాలయం ముట్టడికి ఉపాధ్యాయ శ్రేణులు అధిక సంఖ్యలో తరలి వచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో యూటీఎఫ్ మండల అధ్యక్షులు ఎస్ లక్ష్మీరెడ్డి, ఉపాధ్యక్షులు పీవీ రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి డి. ఖాసీం వలి, కోశాధికారి జి.

శ్రీనివాసరావు, సభ్యులు ఐ. రాజశేఖర్ రెడ్డి, ఎన్ రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

ధైర్యం నింపిన ప్రభుత్వం

(మొదటిపేజీ తరువాయి

మార్కెట్ యార్డులో మార్క్ ఫైడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేంద్రంలో తొలిరోజు నాగులపాలెం గ్రామానికి చెందిన దాసి కిరణ్ అనే రైతుకు చెందిన 6.40 క్వింటాలను కొనుగోలు చేశారు. వచ్చే వారంలో పూర్తిస్థాయిలో అన్నిచోట్ల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రతి రైతు చివరాకు వరకు కొనుగోలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది.ఎక్కడికి అక్కడే కొనుగోలు చేసేందుకు అన్ని ఏర్పాట్లు ముమ్మరంగా చేస్తున్నారు.

ప్రభుత్వ ముమ్మర ఏర్పాట్లు

నల్లబర్లీ పొగాకు కొనుగోలుకు ప్రభుత్వం రంగంలోకి దిగింది.అయితే ఎక్కడైతే పొగాకు ఉందో అక్కడికక్కడే కొనుగోలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.దీనిలో భాగంగా పొగాకు కంపెనీలో పనిచేసిన నిపుణులు, కొనుగోలు సామాగ్రి,కొనుగోలు చేసిన పొగాకును నిల్వ ఉంచేందుకు గోడౌన్లు,ఇతర సిబ్బంది తదితర ఏర్పాట్లలో ప్రభుత్వం నిమగ్నమై ఉంది.రానున్న రోజుల్లో సరైన ముహూర్తాలు లేక పోవడంతో ముందస్తుగా తొలి రోజు పర్చూరులో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించింది. అన్నదాతల ఆప్తుడు,అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుకు పర్చూరు నియోజకవర్గంలో పాటు రాష్ట్రవ్యాప్తంగా పలువురు రైతులు జేజేలు పలుకుతున్నారు. దేశ చరిత్రలో ఎక్కడే లేని విధంగా ప్రభుత్వమే మార్క్ ఫైడ్ ద్వారా పొగాకు కొనుగోలు చేసేలా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడులను ఓప్పించి రైతులకు అండగా నిలిచిన ఎమ్మెల్యే ఏలూరికి కృతజ్ఞతలు తెలుపుతున్నారు.పలుమార్లు గత రెండు నెలలుగా నిరంతరం ప్రభుత్వం యంత్రాంగాన్ని ప్రభుత్వాన్ని మానిటరింగ్ చేస్తూ రైతులకు మేలు చేసిన రైతు బాంధవుడిగా కొలుస్తున్నారు.వేలాదిమంది రైతు కుటుంబాలలో ఆనందపు వెలుగులు నింపిన రైతు పక్షపాతి ఎమ్మెల్యే ఏలూరి అని కొనియాడుతున్నారు.

అన్నిచోట్ల కొనుగోలు చేస్తా : మార్క్ ఫెడ్ డిఎం

ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు కృషి ఫలించింది.అన్నదాతల్లో ఆనందానికి అవధులు లేకుండా పోయాయి.ప్రతి రైతు చివరాకు వరకు కొనుగోలు చేయడమే ప్రభుత్వ లక్ష్యంగా నిర్ణయించింది. ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ప్రత్యేక కృషితో కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశాం. మరో వారంలో అన్నిచోట్ల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రతి రైతు పొగాకును కొనుగోలు చేసేలా చర్యలు తీసుకుంటామని డిఎం కరుణశ్రీ తెలిపారు.

వధువుని ఆశీర్వదించిన ఛైర్మన్ సత్య

విశాలాంధ్ర-పొన్నలూరు : మండలంలోని చెరువు కొమ్మిపాలెం గ్రామంలో శనివారం భూమిరెడ్డి మాలకొండ రెడ్డి శ్రీలక్ష్మి కుమార్తె లక్ష్మికీర్తి వివాహ కార్యక్రమం ఆంధ్ర మారి టైం బోర్డ్ ఛైర్మన్ సత్య పాల్గొని వధువుని ఆశీర్వదించారు. అనంతరం వెంకుపాలెం గ్రామంలో ఇటీవల వివాహం జరిగిన మండల టిడిపి ఉపాధ్యక్షుడు తానికొండ మహేంద్ర, తాటికొండ మాధురీలను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు అనుమోలు సాంబశివరావు, మండల టిడిపి నాయకులు కర్ణ కోటిరెడ్డి, మాజీ మండల టిడిపి అధ్యక్షుడు మండవ ప్రసాద్, మాజీ సర్పంచ్ పల్లపోతు ప్రసాద్, మండవ మురళీమోహన్, గుమ్మల వెంకట్రావు, పల్లపోతు వెంకట్రావు, రమణారెడ్డి, గడ్డం మురళీమోహన్, దాసరి కృష్ణారావు, చిడిపోతు శ్రీకాంత్ ,గంధం నరసయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండలంలోని కమ్మవారి పాలెం గ్రామానికి చెందిన వైయస్సార్ సిపి నాయకుడు గుర్రం వీరయ్య కుమారుడు నూతన వరుడుఏడుకొండలు, దూళ్ల లక్ష్మీనారాయణ కుమార్తె నూతన వధువు పవిత్రలా వివాహ కార్యక్రమానికి వైయస్సార్ సిపి జిల్లా అధ్యక్షుడు, దర్శి ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి హాజరై నూతన వరుడు, నూతన వధువుకు అక్షింతలు వేసి ఆశీర్వదించి వివాహ మహోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వైయస్సార్ సిపిఅధ్యక్షుడు చింతా శ్రీనివాస్ రెడ్డి, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతోబక్రీద్ (మొదటిపేజీ తరువాయి)

ప్రేమించేవారే నిజమైన దైవభక్తులుగా చెప్పొచ్చు అని, హజ్రత్ ఇబ్రహీం స్ఫూర్తిగా అందరూ సాటివారిని ఆదరిస్తూ సహృదయంతో ముందుకు సాగాలని కోరుకుంటున్నానని ముస్లిం మైనార్టీ సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. ఆ అల్లాహ్ ఆశీస్సులు అందరి పై ఉండాలని ఆకాంక్షించారు. ముస్లిం మైనార్టీలకు అండగా ఉంటామని తమకు ఏ సమస్య వచ్చినా తన వ్యక్తిగత బాధ్యతగా తీసుకొని ఆ సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ బిల్లా రమేష్, 11వ వార్డు కౌన్సిలర్ లోక్కు రమేష్, వేములపాటి చంటి, మరియు పట్టణ మైనారిటీ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

కొమరోలు మండలంలో...

విశాలాంధ్ర-కొమరోలు : మండలంలోని పలు గ్రామాల్లో శనివారం బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో బక్రీద్ వేడుకలు జరుపుకున్నారు. మండలంలోని కొమరోలు నల్లగుంట్ల ఎడమకల్లు రాజుపాలెం రెడ్డి చర్ల అల్లినగరం గుండ్రెడ్డిపల్లి హనుమంతరాయనపల్లి. తదితర గ్రామాల్లో ముస్లిం సోదరులు వద్దకు చేరుకుని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. త్యాగానికి ప్రతీకగా భక్తురాదనాన్ని ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు చిన్న పెద్ద తేడా లేకుండా ఒకరికొకరు ఆనందం చేసుకుని బక్రీద్ శుభాకాంక్షలు తెలుపు కున్నారు.

త్యాగానికి ప్రతీక బక్రీద్

విశాలాంధ్ర - తాళ్లూరు: త్యాగానికి ప్రతీక అయిన బక్రీద్ పర్వదినాన్ని శనివారం మండలంలో ఘనంగా నిర్వహించారు. మండలంలోని తూర్పుగంగవరం, రజానగరం ఈద్గాల వద్ద ముస్లీం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ముస్లీంలు ఒకరి కొకరు అభినందనలు తెలపారు. ఇమామ్‌ల ఆధ్వర్యంలో జరిగిన నవాజ్‌లో పాల్గొన్నారు. టిడిపి రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి షేక్ పెద కాలేషా వలి (బడే), మాజీ సర్పంచి వలి, జిల్లా కోఆప్షన్ మెంబర్ బుజ్జి, ఎంపీటీసీ మస్తాన్ వలి, సర్పంచి వలి, కోఆప్షన్ కరిముల్లాలు ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొని ముస్లీం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు.

పిసీపల్లి మండలంలో...

విశాలాంధ్ర-పిసీపల్లి : పిసీపల్లి మండల వ్యాప్తంగా ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో బక్రీద్ వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా మత పెద్దలు మాట్లాడుతూ త్యాగం సహనం ఐకమత్యానికి ప్రతీక బక్రీద్ పండుగ పేర్కొన్నారు. అల్లాహ్ దయతో ప్రజలందరూ ఆరోగ్యంగా సుఖసంతోషాలతో మెలగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ముస్లింలకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. ముస్లింలు ఈద్గాకు తరలివెళ్లి ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు. బక్రీద్ పండుగ ను ఉద్దేశించి మసీద్ మతగురువు బక్రీద్ పవిత్రమైన పండుగని మతసామరస్యాలకు ప్రతీక అని త్యాగ నిరతికి నిదర్శనమని పేర్కొన్నారు.

బక్రీద్ వేడుకలు

విశాలాంధ్ర-పామూరు : మండల కేంద్రమైన పామూరు పట్టణంలో భక్తిశ్రద్ధలతో బక్రీద్ వేడుకలను శనివారం ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని సి ఎస్ పురం రోడ్డులో గల ఈద్గా లో ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ఒకరిని ఒకరు అలింగనం చేసుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. సీఐ ఎం. భీమా నాయక్, ఎస్ఐ టి. కిషోర్ బాబులు ఈద్గాలో పాల్గొని ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బక్రీద్ పర్వదినం త్యాగానికి ప్రతీక అని అన్నారు.

త్యాగానికి ప్రతీక

విశాలాంధ్ర-సి ఎస్ పురం : మండలంలోని త్యాగానికి ప్రతీకగా అయిన బక్రీద్ పర్వదిన వేడుకలు మండలంలోని కోయిలంపాడు నల్లమడుగుల అరివేముల ఆనగాలపల్లి అంబవరం కొత్తపల్లి డీజీ పేట

వివైలు చిన్నపు నాయనపల్లి గ్రామాల్లోఘనంగా నిర్వహించుకున్నారు. ముస్లిం సోదరులు అత్యంత భక్తిశ్రద్ధలతో వేడుకలను నిర్వహించారు. దీనిలో భాగంగా మత పెద్దలు మాట్లాడుతూ ఇస్లాం మత విశ్వాసాల ప్రకారం బక్రీద్ పండగకు ఎంతో ప్రాముఖ్యత ఉంది, త్యాగానికి ప్రతీకగా ముస్లింలందరూ ఈద్ ఉల్ అదః అనే పండుగను బక్రీద్ పేరిట జరుపుకుంటారు. బక్రీద్ అంటే బకర్ ఈద్ అని అర్థం. బకర్ అంటే మూగ జీవి, ఈద్ అంటే పండుగని అర్థమని, బక్రీద్ సందర్భంగా ముస్లింలు ఎక్కువగా వలసలకు వెళ్తారు. ముస్లిం అందరూ తమ జీవితకాలంలో ఒక్కసారైనా హజ్ యాత్ర చేయాలని కోరుకుంటారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

ఘనంగా బక్రీద్ వేడుకలు

విశాలాంధ్ర - పిట్టలవానిపాలెం : పవిత్ర బక్రీద్ పండుగ పర్వదినం వేడుకలను శనివారం ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. బక్రీద్ పండుగ సందర్భంగా మండలంలోని చందోలు, నదిముల్లపాలెం ఈద్గాల వద్ద ముస్లీం సోదరులు ప్రత్యేక నమాజ్ ప్రార్థనలు నిర్వహించారు.మత పెద్దలు బక్రీద్ పండుగ విశిష్టత గురించి సందేశించారు.ఈ సందర్భంగా ఒకరినొకరు ఆలింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అల్లాపై ఉన్న విశ్వాసాన్ని చాటుతూ త్యాగాలకు మారు పేరుగా తాము బక్రీద్ పర్వదినాన్ని జరుపుకుంటున్నామని ముస్లీం సోదరులు తెలిపారు. అనంతరం ఇళ్ళ వద్ద పొట్టేళ్లను ఖుర్బానీ చేసి పేదలకు పంపిణీ చేశారు.

భక్తిశ్రద్ధలతో బక్రీద్

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండలంలోని పలు గ్రామాల్లో శనివారం బక్రీద్ పర్వదినాన్ని ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. మండలం లోని గార్లదిన్నె, నాగంపల్లి బచ్చల కూరపాడు గొట్లగట్టు, నాయుడుపేట కొనకనమిట్ల, పెదారికట్ల చిన్నారి కట్ల తదితర గ్రామాల్లోని ముస్లిం సోదరులు ఈద్గాల వద్ద చేరుకొని ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. త్యాగానికి ప్రతీకగా ఈ బక్రీద్ పర్వదినాన్ని ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారు. చిన్న పెద్ద తేడా లేకుండా ఒకరికొకరు అలింగనం చేసుకొని బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

సాటి వారికి సాయపడటమే బక్రీద్

విశాలాంధ్ర-ఒంగోలు : సాటి వారికి సహాయపడుతూ.. సర్వ మానవాళి పట్ల,సర్వ ప్రాణుల పట్ల దయ,కరుణ,ప్రేమతో మెలగాలన్నదే మహ్మద్ ప్రవక్త చెప్పిన బక్రీద్ సందేశం అని దీనిని అందరూ ఆచరణలో పెట్టాలని నటుడు, రచయిత డాక్టర్ మొగిలి దేవ అన్నారు. శనివారం పవిత్ర బక్రీద్ పండుగ సందర్భంగా మంగమ్మ కాలేజీ పూర్వ అధ్యాపకులు కీ.శే.మహ్మద్ సలేహ, పాలిటెక్నిక్ కళాశాల పూర్వ అధ్యాపకులు కీ.శే.జయలక్ష్మి దంపతుల జ్ఞాపకార్ధం వారి కుమార్తె నజ్నెన్ శివం ఫౌండేషన్ ఆధ్వర్యంలో నగరంలోని పలు ప్రాంతాల్లో 500 మందికి పైగా అనాథలకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా నటుడు, రచయిత డాక్టర్ మొగిలి దేవ పాల్గొన్నారు. మరో ముఖ్య అతిథిగా హాజరైన ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావు మాట్లాడుతూ బక్రీద్ రోజున వారి తల్లిదండ్రులకు వారి కుమార్తె నజ్నెన్ నివాళిగా అనాథలకు, నిరాశ్రయులైన పేదలకు అన్నదానం చేసి ఆకలి తీర్చి వారి కళ్ళల్లో ఆనందం నింపటం అభినందనీయమన్నారు. ప్రతి ఒక్కరూ వారి వేడుకలను ఇలా సేవా కార్యక్రమాలు ద్వారా జరుపుకోవాలని పిలుపు ఇచ్చారు. ఈ అన్నదానం కార్యక్రమంలో సేవ్ ది యానిమల్ ఫౌండేషన్ చైర్మన్ దివ్య పాల్గొన్నారు.

పల్లా సింహాచలం మృతికి గొట్టిపాటి లక్ష్మి సంతాపం

విశాలాంధ్ర-దర్శి : టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు తండ్రి, మాజీ ఎమ్మెల్యే పల్లా సింహాచలం మృతిపట్ల నా ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నట్లు దర్శి టిడిపి ఇంచార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 1989 నుంచి తెలుగుదేశం పార్టీకి ఆయన సేవలందించారని 1994లో జరిగిన ఎన్నికల్లో విశాఖపట్నం-2 ఎమ్మెల్యేగా విజయం సాధించి నియోజకవర్గ అభివృద్ధికి కృషిచేశారు. పల్లా సింహాచలం సౌమ్యుడిగా పేరుగాంచారు. శాసన సభ్యుడిగా ప్రజలకు అన్ని విధాల అండగా నిలిచారు. వారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుడిని ప్రార్థిస్తు పల్లా కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నట్లు గొట్టిపాటి లక్ష్మి అన్నారు.

ఘనంగా బక్రీద్ ప్రార్ధనలు

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండలంలోని అన్ని గ్రామాలలోని ముస్లింలు బక్రీద్ పండుగ సందర్భంగా మసీదుకు వెళ్లి ప్రత్యేక ప్రార్ధనలు చేశారు .ఒకరినొకరు ఆ లింగనం చేసుకొని పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అద్దంకి దర్శి రహదారిపక్కన ఉల్లగల్లులోని రోడ్డు వెంబడి ఉన్న ఈద్గావద్దకు చేరుకొని ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. హజరత్ మౌలానా అబుబకర్ సిద్దిక్ ఈద్ ఉల్ ఆదా నమాజ్ ఖుద్బ, దువా చదివి వినిపించగా, హజరత్ అబ్దుల్ రహీం ప్రత్యేక ప్రార్ధన చేశారు. అనంతరం పేదలకు దానాలు చేశారు.

యోగాసనాలపై ప్రజలకు అవగాహన : ఆర్డీవో

విశాలాంధ్ర-ఒంగోలు: పర్యాటక ప్రాంతాలలో యోగాసనాల సాధన ద్వారా యోగాభ్యాసంపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించబోతున్నట్లు ఒంగోలు ఆర్డీఓ కె.లక్ష్మి ప్రసన్న తెలిపారు. ఆదివారం ఉదయం 6 గంటలకు కొత్తపట్నం బీచ్ ప్రాంతంలో ప్రజలు యోగాసనాలు వేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఆమె చెప్పారు. జిల్లా కలెక్టర్ శ్రీమతి ఏ.తమీమ్ అన్సారియా ఆదేశాల మేరకు శనివారం ఆమె స్థానిక అధికారులతో కలిసి స్థలాన్ని పరిశీలించారు. బీచ్ వద్ద అనువైన మూడు స్థలాలను పరిశీలించగా, వీటిలో యోగాసనాలకు ఏ స్థలం బాగుంటుందో దాన్ని గుర్తించి వెంటనే పరిశుభ్రం చేయించాలని స్థానిక రెవెన్యూ అధికారులను ఆదేశించారు. అనంతరం దీనిపై మండల అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో వెంట జిల్లా వైద్య శాఖ అధికారి వెంకటేశ్వర్లు, తహసీల్దార్ మధు సూదన్ రావు, కొత్తపట్నం ఎంపీడీవో శ్రీకృష్ణ, ఈవో ఆర్ డి వేణుగోపాల మూర్తి, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బక్రీద్ పర్వదినం

విశాలాంధ్ర - కనిగిరి : బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం స్థానిక పెద్ద చెరువు వద్ద ఉన్న ఈద్గాలో జరిగిన ప్రత్యేక నమాజు, దువాలో ముస్లిం పెద్దలు, సోదరులతో కలిసి నియోజకవర్గ వైయస్ఆర్ సిపి ఇంచార్జ్ దద్దాల నారాయణ యాదవ్ ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హజ్రత్ ఇబ్రహీం త్యాగనిరతికి ప్రతీకగా నిర్వహించుకునే పండుగ బక్రీద్ అని అన్నారు. ప్రవక్త హజరత్ ఇబ్రహీమ్ త్యాగం ఆదర్శనీయమన్నారు. ప్రతి ఒక్కరూ జాలి, దయ, దాతృత్వం, సేవా గుణం అలవర్చుకోవాలని త్యాగ బుద్ధిని, నిజమైన భక్తి ప్రపత్తులు కలిగి ఉన్నవారే దైవ కృపకు పాత్రులు అవుతా రన్నారు. అదే సూక్తిని బక్రీద్ మనకు తెలియజేస్తోందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కనిగిరి నియోజకవర్గం ముస్లిం సోదర సోదరీమణులకు దద్దాల నారాయణ యాదవ్ బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో షేక్ అబ్దుల్ గఫార్, మడతల కస్తూరి రెడ్డి, డాక్టర్ షేక్ నాయబ్ రసూల్ , షేక్ ఖాసిం షా, షేక్ రహీం భాష , కరిముల్లా షేక్, శంషీర్ భాష, షేక్ కరీం భాయ్, షేక్ నాగూర్ వలి, షేక్ రెహమాన్, సయ్యద్ ఖలక్, దాసరి మురళీ, షేక్ సంధాని భాష, షబ్బీర్ భాష, జిలాని, అమీర్ భాష షేక్, బాజీ, గాండ్లపర్తి ఆదినారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఈద్గా అభివృద్ధి రూ.80,000 వితరణ

విశాలాంధ్ర-కొమరోలు : మండలంలోని పోసుపల్లె గ్రామంలో నూతనంగా నిర్మించిన ఈద్గా కొరకు ఎస్బిఐ అసిస్టెంట్ మేనేజర్ కలగొట్ల నాయబ్ రసూల్ రూ.80,000 నగదును అందించారు. వీరు కందుకూరు ఎస్‌బీఐ మెయిన్ బ్రాంచ్ లో అసిస్టెంట్ మేనేజర్‌గా విధులు నిర్వహించారు. బక్రీద్ పర్వదినాన్ని పరిష్కరించుకొని రూ.80,000 నగదును నిర్వాహకులకు అందజేశారు.

ఉపాధి హామీ బకాయిలను విడుదల చేయాలి

విశాలాంధ్ర -వెలిగండ్ల : మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం 2005లో కేంద్రంలో ఉన్న యూపీఏ వన్ ప్రభుత్వం తీసుకువచ్చిందని, అప్పటినుంచి ఇప్పటిదాకా ఒక చట్ట రూపకంగా తీసుకొచ్చిన అంశాల్లో భాగంగా వంద రోజులు పని కల్పించారని, దానిని 250 రోజులుగా కల్పించాలని, కనీస రోజు వారి కూలి రూ.600 అమలు చేయాలని, 2025- 26 సంవత్సరంలో మార్చి నుంచి ఇప్పటిదాకా 8 వారాలుగ బిల్లులు చెల్లెలించక కూలీలు ఇబ్బంది ఎదుర్కొంటున్నారని జిల్లా సిఐటియు నాయకులు రాయల మాలకొండయ్య అన్నారు. శనివారం మండలంలోని ఇమ్మడి చెరువు ఊట చెరువు ఉపాధి పని ప్రాంతాన్ని పరిశీలించిన ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పని ప్రదేశంలో కూలీలు చేస్తున్న పనులుసంతృప్తి గా ఉన్నాయని, 8 వారాల బిల్లులు చెల్లించక ఇబ్బంది పడుతున్నారని. ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని ఉపాధి కూలీలకు రావలసిన పెండింగ్ బిల్లులు విడుదల చేసి వారి జీవనోపాధిని మెరుగుపరచాలన్నారు. రోజువారీ కూలీ రూ.307 పడేలాగా కృషి చేసీ ప్లే షిప్ లు అందివ్వాలని వారన్నారు. కూలీలకు సమ్మర్ అలవెన్స్ లో భాగంగా మజ్జిగ, తట్టలు, బుట్టలు, గడ్డపారలు ఉచితంగా సరఫరా చేయాలని, ప్రథమ చికిత్స కిట్ అందుబాటులో ఉంచాలని, లేబర్ కోడ్స్ మీద రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఉపసం భరించుకోవాలని కోరారు.

సాక్షి ఛానల్ ప్రసారాలను వెంటనే నిలిపివేయాలి :లక్ష్మీ

విశాలాంధ్ర-దర్శి : అమరావతి ప్రాంత మహిళలను కించపరిచిన సాక్షి ఛానల్‌ను వెంటనే నిలిపివేసి, సాక్షి ఛానల్ డిబేట్లో మహిళలపై ఇష్టాను రీతిగా మాట్లాడిన కొమ్మినేని, కృష్ణంరాజు అనే వ్యక్తులపై వెంటనే చర్యలు తీసుకోవాలని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మన్ రాయిపాటి శైలజను డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ కోరారు. మహిళ లోకం కన్నీరు పెట్టెలా చేసిన సాక్షి ఛానల్ ప్రసారాలను నిలిపివేయాలని దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ డిమాండ్ చేశారు. ఈ మేరకు శైలజాకి లిఖితపూర్వకంగా ఫిర్యాదు పంపినట్లు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాజధాని మహిళలను వేశ్యలుగా అభివర్ణిస్తూ కొమ్మినేని డిబేట్లో కృష్ణంరాజు అనే వ్యక్తి మాట్లాడడాన్ని తీవ్రంగా పరిగణిస్తూ అతనిపై సుమోటోగా కేసు నమోదు చేసి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డాక్టర్ లక్ష్మీ డిమాండ్ చేశారు. ఆంధ్ర రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణానికి అక్కడ రైతులు త్యాగం మరువలేనిది, 36 వేల ఎకరాల భూమి ఇచ్చి ఆంధ్ర రాష్ట్ర రాజధాని ఏర్పాటుకు త్యాగధనులుగా అమరావతి రైతులు నిలిచారు. వారిని అభినందించాల్సింది పోయి, వారిని కించపరచడం ఏమిటని ప్రశ్నించారు. గత ఐదేళ్ళ వైసిపి ప్రభుత్వం మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అక్కడే ఉండి, అక్కడ రాజధాని అమరావతిలో సచివాల యంలో ఉండి పాలన సాగించారు. మూడు రాజధానులు అంటూ మూడుముక్కల ఆట ప్రారంభించి అది స్మశానమ న్నారు, ఎందుకు పనికిరాదన్నారు. రైతులను సంకెళ్ళు వేసి బజారులో తిప్పారు, ఊరేగింపులు చేస్తే బేడీలు వేశారు, నిరసనలు చేస్తే లాటీలు దెబ్బలు చూపించారు. అయినా పోరాట పటిమతో రాజధాని రైతులు ఉద్యమాన్ని సాగించి రాజధాని టు దేవాలయం అంటూ పాదయాత్ర చేసి ఆంధ్ర రాష్ట్ర ప్రజానీకానికి రాజధాని ప్రాంతం అమరావతిగా ఊపిరి పోశారన్నారు. వైసిపి నేత కృష్ణంరాజు అనే సైకో ను డిబేట్ లో కూర్చోబెట్టి రాజధాని ప్రాంత అమరావతి మహిళలను వేశ్యలంటూ మాట్లాడడం తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రాజధాని అమరావతి పై విషం జిమ్మేందుకు రాజధాని మహిళలను జగన్ గ్యాంగ్ కించపరుస్తున్నారు. మహిళలకు జగన్ వెంటనే క్షమాపణ చెప్పాలి డిమాండ్ చేశారు.

నేడు ఉచిత కంటి వైద్య శిబిరం

విశాలాంధ్ర-దర్శి : రోటరీ క్లబ్ ఆఫ్ దర్శి ,ఎస్‌టిఆర్ మార్కెటింగ్ ఆధ్వర్యంలో ఈ నెల 8న ఉచిత కంటి వైద్య శిబిరం గుంటూరు పెద్ద కాకాని శంకర కంటి హాస్పిటల్, జిల్లా అంధనివారణ సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 8:00 గంటల నుండి మధ్యా హ్నం1:00 వరకు పీజీ ఎన్ కళ్యాణ మండపంలో కంటికి సంబంధించిన అన్ని వ్యాధులను కంటికి సంబంధించిన శుక్లాలు తీయించి అవసరమైతే ఆపరేషన్ ఉచితంగా చేయించడం జరుగుతుందని ఈ అవకాశాన్ని అందరూ వినియోగించుకోవాలని తెలిపారు.

వాగు మడుగు ఎలిమెంటరీ పాఠశాల హెచ్ఎంగా కోటేశ్వరరావు

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండలంలోని వాగే మడుగు గ్రామంలోని మండల ప్రజా పరిషత్ ఎలిమెంటరీ పాఠశాల హెచ్ఎం గా మంచికల పెద్ద కోటేశ్వరరావు బదిలీ అయ్యారు. ఈయన పొదిలి మండలం మాదిరెడ్డిపాలెం గ్రామంలోని ఎస్సీ కాలనీలో ఎంపీపీ ఎలిమెంటరీ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేస్తూ పదోన్నతి పై హెచ్ఎంగా వాగుమడుగు పాఠశాల హెచ్ఎంగా వచ్చారు. హెచ్ఎంగా పదోన్నతి పొందిన కోటేశ్వరరావును కొనకనమిట్ల మండల ఏపీటీఎఫ్ అధ్యక్షులు తాళ్లూరి రామారావు , మార్కాపురం నియోజకవర్గ ఎంఈఎఫ్ ఇన్చార్జిలు పొదిలి తాలూకా ఎంఈఎఫ్ నాయకులు, ఎమ్మార్పీఎస్ నాయకులు అభినందనలు తెలిపారు.

విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

విశాలాంధ్ర-పామూరు : మండలంలోని తాతాయపల్లె గ్రామంలో శ్రీ సీతాలక్ష్మణ హనుమంతు సమేత కోదండరామస్వామి శిలా శిఖర కలిశ, చతుర్ దిక్కు గమిల దేవతా సహిత నాభిశిల, సీతాలమ్మ పోతురాజు సహిత అంకాలమ్మ తల్లి, బంగారమ్మ తల్లి దేవతల విగ్రహ ప్రతిష్ట మహాకుంభాభిషేక మహోత్సవం వైభవముగా జరిగింది. ఉత్సవాలలో వైసిపి కనిగిరి ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్, వైసీపీ మండల అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు వేద ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. కమిటీ సభ్యులు దుశ్శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైసిపి సీనియర్ నాయకులు కల్లూరి రామిరెడ్డి , దూబగుంట ఉప సర్పంచ్ కందుల శ్రీనివాసులరెడ్డి, అంబటి కొండారెడ్డి ,గట్ల విజయభాస్కర్ రెడ్డి ,ముడియాల అనంత రెడ్డి, మునగల వెంకటసుబ్బారెడ్డి, భద్రిస్వామి రంగారెడ్డి, దుగ్గిరెడ్డి వీరాంజనేయులురెడ్డి, దుగ్గిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, కందెడ్డివరామిరెడ్డి , బత్తుల మస్తాన్ రెడ్డి, జంగిటి వీరాంజనేయులు, గాండ్లపర్తి ఆదినారాయణ రెడ్డి పాల్గొన్నారు.

మా ఆకలి బాధలను అర్థం చేసుకోండి

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : యర్రగొండపాలెం పంచాయతి పారిశుద్ధ్య కార్మికులుగా విధులు నిర్వహిస్తున్నామని 13 నెలలుగా మాకు జీతాలు ఇవ్వడం లేదని పారిశుద్ధ కార్మికులు శనివారం వాపోయారు. జీతాలు లేకపోతే మా కుటుంబ పోషణ ఎలా జరుగుతుందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉన్న అరా కొర బంగారాన్ని తాకట్టు పెట్టి ఇప్పటివరకు కుటుంబాన్ని లాక్కొస్తున్నామని అన్నారు. నిత్యవసర దుకాణాలలో మేము బాకీలు చెల్లించకపోవడంతో సరుకులు ఇవ్వడం లేదని కన్నీరు పెట్టుకున్నారు. మా జీతాలు మాకు ఇప్పించమని అడుగుతుంటే ఇష్టముంటే పని చేయండి లేకపోతే కొత్త వారిని నియమిస్తామని హెచ్చరికలు జారీ చేస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా అధికారులు మా కుటుంబాల ఆకలి బాధలను అర్థం చేసుకొని మా జీతాల సమస్యను పరిష్కరించాల్సిందిగా వారు కోరుతు న్నారు. లేకపోతే ధర్నా నిర్వహిస్తామని పారిశుద్ధ్య కార్మికులు తెలియజేశారు.

ఘనంగా బక్రీద్ పర్వదినం

విశాలాంధ్ర-పొన్నలూరు : త్యాగానికి ప్రతీకగా అయిన బక్రీద్ పర్వదిన వేడుకలు మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ముస్లిం సోదరులు అత్యంత భక్తిశ్రద్ధలతో వేడుకలను నిర్వహించారు. దీనిలో భాగంగా మత పెద్దలు మాట్లాడుతూ ఇస్లాం మత విశ్వాసాల ప్రకారం బక్రీద్ పండగకు ఎంతో ప్రాముఖ్యత ఉంది, త్యాగానికి ప్రతీకగా ముస్లింలందరూ ఈద్ ఉల్ అదః అనే పండుగను బక్రీద్ పేరిట జరుపుకుంటారు. బక్రీద్ అంటే బకర్ ఈద్ అని అర్థం. బకర్ అంటే మూగ జీవి, ఈద్ అంటే పండుగని అర్థమని, బక్రీద్ సందర్భంగా ముస్లింలు ఎక్కువగా వలసలకు వెళ్తారు. ముస్లిం అందరూ తమ జీవితకాలంలో ఒక్కసారైనా హజ్ యాత్ర చేయాలని కోరుకుంటారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్ద ఇమామ్ మండలంలోని ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

పీఓఎస్ మెషిన్ల పంపిణీ

విశాలాంధ్ర-ఒంగోలు : జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని గ్రీవెన్స్ హాల్‌లో శనివారం విజయవాడ రీజియన్ పరిధిలో ప్రకాశం జిల్లాకు చెందిన పారదీప్ పాస్ పెట్స్ లిమిటెడ్ కంపెనీ తరపున రిటైల్ వ్యాపారులకు పీఓఎస్ మెషిన్ల పంపిణీ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని జిల్లా అగ్రికల్చర్ ఆఫీసర్ శ్రీనివాసరావు అధికారులతో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో కంపెనీ మార్కెటింగ్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ పి.వి.సుభాష్ మాట్లాడుతూ, డీలర్లకు కంపెనీ తరపున పీఓఎస్ డివైస్‌లను అందజేయడం జరిగింది. జిల్లా అగ్రికల్చర్ ఆఫీసర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ, 'డీలర్లు ఎల్లప్పుడూ రికార్డులను మెయింటైన్ చేయాలి. ఆ రికార్డుల ప్రకారం పీవై స్టాక్‌ను ఎల్లప్పుడూ చెక్ చేసుకుంటూ, ఈపీఓఎస్ మెషిన్లో అమ్మిన దానిని అమ్మినట్లుగా క్లియర్ చేయాలి. అలా చేయని యెడల డీలర్లపై చర్యలు తీసుకుంటాం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎల్1 ఈపీఓఎస్ మెషిన్ల గురించి వివరణాత్మకంగా వివరించడం జరిగింది. కొత్త ఆండ్రాయిడ్ డివైస్‌లతో ఈపీఓఎస్ సేల్స్ యొక్క ప్రాముఖ్యత, ప్రయోజనాల గురించి వివరంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ ఒంగోలు రమేష్, ఏఓ టెక్ శ్రీనివాస్‌నాయక్, విజన్‌టెక్ కోఆర్డినేటర్ దనయ్య, డీలర్ల అసోసియేషన్ సంఘం ప్రెసిడెంట్ తదితరులు పాల్గొన్నారు.

విద్యకు పేదరికం అడ్డుకారాదు

- ప్రతి ఏడాది వందమంది ప్రతిభ కలిగిన విద్యార్థులకు స్కాలర్‌షిప్స్, ఫీజులు
- డీజేఆర్ ట్రస్టు ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు
- ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు

విశాలాంధ్ర- ఒంగోలు : విద్యకు పేదరికం అడ్డుకారాదని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు పేర్కొన్నారు. ఒంగోలులోని ఎంఎస్ ఫంక్షన్ హాలులో డి జే ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన టాలెంట్ టెస్ట్ లో భాగంగా ఎంపికైన వందమంది విద్యార్థులకు స్కాలర్ షిప్పులు, పుస్తకాలు, బ్యాగులు, షూస్ పంపిణీ కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అజయ్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన దామచర్ల ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ఏడాది హర్షిని డిగ్రీ కళాశాలలో కేవలం 50 మంది పేద విద్యార్థులకు స్కాలర్‌షిప్స్ ఉద్దేశంతో టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరిగిందన్నారు. ఈ టెస్ట్ కు దాదాపు 1600 మంది విద్యార్థులు హాజరయ్యారు. అక్కడికి వచ్చిన పేద విద్యార్థుల తల్లిదండ్రులను చూసి తన నిర్ణయాన్ని మార్చుకొని వంద మంది విద్యార్థులకు స్కాలర్‌షిప్స్ ఇచ్చేందుకు సిద్ధమయినట్లు పేర్కొన్నారు. పదో తరగతి పూర్తయ్య వరకు విద్యార్థుల విద్య బాధ్యత పూర్తిగా తమదే అన్నారు. ప్రతి ఏడాది 100 మంది చొప్పున, రానున్న ఐదేళ్ల కాలంలో 500 మంది విద్యార్థులకు స్కాలర్‌షిప్స్ అందించనున్నట్లు పేర్కొన్నారు. రాజకీయాలలో తాము ఎంతో ఖర్చు చేస్తుంటామని, కానీ పేద విద్యార్థులకు విద్యను అందించేందుకు చేసే ఖర్చు ఎంతో తృప్తినిస్తుందని పేర్కొన్నారు. ట్రస్ట్ ద్వారా ఎంపికైన విద్యార్థుల విద్య పట్ల స్కూల్ యాజమాన్యాలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా తమకు సహకరించిన స్కూల్ యాజమాన్యానికి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. దామచర్ల సతీమణి నాగ సత్యలత మాట్లాడుతూ ఎంపికైన ప్రతి విద్యార్థి మార్కులపై, హాజరు పై ప్రత్యేక దృష్టి సాధించాలన్నారు. 75 శాతం కన్నా మార్కులు తగ్గిన, హాజరు తగ్గిన అనర్హులుగా ప్రకటిస్తామని పేర్కొన్నారు. అలాగే దామచర్ల కుమార్తెను అనిషా లక్ష్మి, తనుజ లక్ష్మీ మాట్లాడుతూ స్కాలర్‌షిప్పులకు ఎంపికైన విద్యార్థులకు అభినందనలు తెలిపారు. బాగాచదివి ఉన్నతమైన స్థాయికి ఎదగాలని కోరారు. ట్రస్ట్ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలు విద్యాసంస్థల యజమానులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సింగయ్య, నతనియేలును పరామర్శించిన చైర్మన్ సత్య

విశాలాంధ్ర-పొన్నలూరు : మండలం స్థానిక ఎస్సీ కాలనీలో శనివారం ఆంధ్ర మారీ టైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య ఇటీవల కాలంలో గుండె ఆపరేషన్ చేయించుకున్న చుండి సింగయ్య, హైదరాబాదులో రోడ్డు ప్రమాదంలో గాయపడి విశ్రాంతి తీసుకుం టున్న తాటిపర్తి నతనియేలును పరామర్శించి క్షేమ వివరాలు తెలుసుకున్నారు. ఆయన వెంట మండల టిడిపి అధ్యక్షుడు అనుమోలు సాంబశివరావు, మాజీ మండల టిడిపి అధ్యక్షుడు మండవ ప్రసాద్, మాజీ సర్పంచ్ పల్లపోతు ప్రసాద్ మండల టిడిపి నాయకులు కర్ణ కోటిరెడ్డి, మండవ మురళీమోహన్, గుమ్మళ్ల వెంకట్రావు, గద్ద మురళీమోహన్, పల్లపోతు వెంకట్రావు, గంధం నరసయ్య, చుండి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన వేసవి శిక్షణ శిబిరం

విశాలాంధ్ర-ఒంగోలు : రాష్ట్ర పౌర గ్రంథాలయ సంచాలకులు కృష్ణమోహన్ ఆకెపాటి ఆదేశాల మేరకు ఒంగోలు జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఏప్రిల్ 28 నుండి జూన్ 6 వరకు సమ్మర్ క్యాంపు నిర్వహించడం జరిగింది. జిల్లా కేంద్ర గ్రంథాలయం కార్యదర్శి శ్రీమతి కాసు ఆదిలక్ష్మి ఆహ్వానంతో ప్రకాశం జిల్లా జాయింట్ కలెక్టర్ జిల్లా గ్రంథాలయ సంస్థ పర్సన్ ఇంచార్జ్ గోపాలకృష్ణ రోణంకి ముఖ్యఅతిథిగా కార్యక్రమానికి హాజరయ్యారు. మొదటగా కార్యదర్శి వేసవి శిక్షణ శిబిరం కార్యక్రమ నివేదికను చదివి వినిపించారు. జాయింట్ కలెక్టర్ గారు పిల్లలను ఉద్దేశించి మాట్లాడుతూ భవిష్యత్తులో మంచి పౌరులుగా ఎదగడానికి గ్రంథాలయాన్ని ఉపయోగించుకోవాలని పుస్తకాలు నిరంతరం చదువుతూ మంచి పౌరులుగా ఎదగాలని బాల్యంలో సెల్ ఫోన్ వినియోగాన్ని తగ్గించుకోవాలని తల్లిదండ్రులు కూడా పిల్లలకు సెల్ ఫోన్ ఇవ్వకుండా పుస్తకాలు ఇచ్చినట్లయితే పిల్లలు బాగా తయారవుతారని పిల్లలు బాల్యంలో చేయకూడని పనులను మంచి భవిష్యత్తు కోసం మంచి అలవాట్లను అలవర్చుకోవాలని సవివరంగా తెలియజేశారు. శిక్షణ శిబిరంలో పిల్లలకు స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర యోగాంధ్ర పర్యావరణ పరిరక్షణ పేదరిక నిర్మూలన, పి4 పథకం అమలు గురించి అమరావతి అంశాలపై వ్యాసరచన, క్విజ్, డ్రాయింగ్ కథా రచన పోటీలు నిర్వహించడం జరిగింది. విజేతలకు, పాల్గొన్న ప్రతి విద్యార్థికి శిక్షణ నిర్వాహకులకు జాయింట్ కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు బహుమతి ప్రధానం సన్మాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ వేసవి శిక్షణ శిబిరం నిర్వహణకు యోగ శ్రీనివాసరావు, ఇంగ్లీష్ గ్రామర్ వి వెంకయ్య, శ్రీమతి ఆర్ బిందుమణి క్రాఫ్ట్ హ్యాండ్ రైటింగ్, సృష్టి ఆర్ట్ అకాడమీ ది రవీంద్ర, శిరీష, డి లక్ష్మీ ప్రసాద్ స్పేర్ టైం ఆక్టివిటీస్, కే నాగలక్ష్మి క్లాసికల్ డాన్స్, తరుణ్ కుమార్ స్పీడ్ మ్యాథ్స్ తదితర కార్యక్రమాలను నిర్వహించారు. పి పేరయ్య రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ 30 శాఖా గ్రంథాలయాలలో 610 మెంబర్‌షిప్ చేర్పించినందుకు జాయింట్ కలెక్టర్ సన్మానించారు. అనంతరం ఇన్చార్జి డిప్యూటీ లైబ్రేరియన్ సంపూర్ణ కాళహస్తి బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమాన్ని వందన సమర్పణను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు ఉపాధ్యాయులు గ్రంథాలయ సిబ్బంది జి శాంసన్, అనిల్, మృదుల్ కుమార్, శివకుమారి, గోవిందమ్మ, ఇమ్మానియేల్ పాల్గొన్నారు.

వధూవును ఆశీర్వదించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర -వెలిగండ్ల: మండలంలోని నాగిరెడ్డిపల్లికి చెందిన మడతల రమణారెడ్డి కుమార్తె వివాహ వేడుకలలో కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పాల్గొని ఆమెను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో కలకాలం జీవించాలని కోరారు ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి కనిగిరి నియోజకవర్గం తెలుగు రైతు అధ్యక్షులు కేలం ఇంద్ర భూపాల్ రెడ్డి, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండల కేంద్రమైన ముండ్లమూరులోని తాళ్లూరు రోడ్డులో జరిగిన రోడ్డు ప్రమాదంలో తాతపూడి వెంకటేష్(50) మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల మేరకు ముళ్ళమూరు ఎస్సీ కాలనీకి చెందిన తాతపూడి వెంకటేష్ ద్విచక్ర వాహనంపై రోడ్డు దాటుతుండగా అదే సమయంలో దర్శి నుండి అద్దంకివైపు వెళుతున్న అంబులెన్స్ ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టి అతనిపై వెళ్లడంతో తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే బంధువులు 108 వాహనంలో అద్దంకి తీసుకువెళ్లారు. అక్కడనుండి ఓ ప్రైవేట్ వాహనంలో రిమ్స్ కు తరలించారు అక్కడ మృతి చెందినట్లు బంధువులు తెలిపారు మృతునికి భార్య, పిల్లలు వున్నారు.

రైతుల ధర్నాను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - బేస్తవారిపేట : రైతు సమస్యల పరిష్కారం కోసం ఈనెల 9న బేస్తవారిపేట మండల తహశీల్దార్ కార్యాలయం వద్ద జరిగే ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని గిద్దలూరు నియోజక వర్గ రైతు సంఘం కార్యదర్శి ధాకాల పుల్లయ్య ఓ ప్రకటనలో రైతులకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర సమితి పిలుపు మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 90 శాతం సబ్సిడీపై నాణ్యమైన విత్తనాలు సరఫరా చేయాలని, అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

పంచాయతీ బాధ్యతలు ఉప సర్పంచ్‌కి అప్పగింత

విశాలాంధ్ర -వెలిగండ్ల: మండలంలోని ఇమ్మడి చెరువు పంచాయతీకి చెందిన సర్పంచి తోకల బాలకృష్ణ ఇటీవల కాలంలో అనారోగ్యంతో మృతి చెందటంతో పంచాయతీ విధులను పరిపాలన బాధ్యతలను నిర్వర్తించేందుకు ఉపసర్పంచ్‌కి ఇవ్వనున్నట్లు పంచాయతీ అభివృద్ధి అధికారి జిల్లా ఒంగోలు కార్యాల మండల ప్రజా పరిషత్ అధికారికి కనిగిరి ఖజానా అధికారికి, డివిజనల్ పంచాయతీ అధికారికి, ఉమ్మడి చెరువు గ్రామపంచాయతీ కార్యదర్శి లేఖలు జిల్లా కార్యాలయం నుంచి అందినట్లు మండల అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ బాషా తెలిపారు. ఇకనుంచి ఇమ్మడి చెరువు పరిపాలన బాధ్యతలు ఉప సర్పంచ్ చూస్తారని వారు తెలిపారు.

సారా వద్దు కుటుంబాలే ముద్దు : దివాకర్

విశాలాంధ్ర - రేపల్లె : నాటు సారా, కాపు సారా వద్దని కుటుంబాలే ముద్దు అని సారా వల్ల కలిగే ప్రాణ నష్టాలతో ఎన్నో కుటుంబాలు వీధుల బారిన పడ్డారని, ఆర్థికంగా కుటుంబాలు నష్టపోతున్నాయని రేపల్లె ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఆర్.దివాకర్ పిలుపునిచ్చారు. శనివారం గుడికాయలలంక గ్రామంలో సారాపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటు సారా నిర్మూలనకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. మండలంలోని గుడికాయలలంక గ్రామ పంచాయతీపరిధిలో నవోదయం 2.0 కార్యక్రమంలో భాగంగా చిన్నగంజాం కళా మండలి వారి చేత శనివారం సారా నిర్మూలనపై అవగాహన సదస్సులు నిర్వహించారు. కళాజాత బృంద సభ్యులు నాటికలు, పాటల ద్వారా ప్రజలను చైతన్య పరిచారు.ప్రజలకు నవోదయం 2.0పై కరపత్రాలు అందజేశారు.కార్యక్రమములో ప్రొహిబిషన్, ఎక్సైజ్ కానిస్టేబుల్ అడాప్షన్ ఆఫీసర్స్ ఎం. రవీంద్ర, హరినాయక్, యోసెపు, శీలం శ్రీనివాస్, మాణిక్యాలరావు పాల్గొన్నారు.

ఎస్సీ కార్పొరేషన్ రుణాల సైట్ ఓపెన్ చేయాలి

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : రాష్ట్రంలో ఎస్సీ కార్పొరేషన్ రుణాల సైట్లను ఓపెన్ చేయాలని బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ గుదే రాజారావు అన్నారు. బహుజన సమాజ్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రం 2024-25 కాను ఎస్సీ కార్పొరేషన్‌లోన్ అప్లయి చేసుకోవడానికి ఆన్‌లైన్‌సైట్ ఓపెన్ చేయాలన్నారు. ఎస్సీలు లోన్లు ద్వారా లబ్ది చేకూరి ఆర్థిక స్థితిగతులు మారుతయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీలకు సబ్సిడీ మీద లోన్లు ఇవ్వడానికి ఒక సైట్ విడుదల చేసిందని అయితే ఆ సైటు కొద్ది రోజులు మాత్రమే ఓపెన్ అయ్యి వెంటనే క్లోజ్ అయిందన్నారు. బీసీలకు లోన్లు మంజూరు చేసి 100శాతం కంప్లీట్ చేసి లబ్దిదారులను ఎంపిక చేసి బీసీలకు లబ్ది చేకూరే విధంగా ఈ కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు.ఎస్సీల రుణాలు అప్లై చేసుకునే సైట్లు అందుబాటులో తేకుండా లబ్దిదారులను ఎంపిక చేయకుండా ఎస్సీ కార్పొరేషన్ సైట్‌ను నిలిపివేయడం చాలా దారుణమన్నారు.కూటమి ప్రభుత్వానికి ఎస్సీలపై శ్రద్ధ ఉంటే ఎక్కువ శాతం రుణాలు ఎస్సీలకు కేటాయించి వారి అభివృద్ధికి తోడ్పడాలని బహుజన సమాజ్ పార్టీ కోరారు.

భక్తిశ్రద్ధలతో బక్రీద్

విశాలాంధ్ర - కొరిశపాడు : బక్రీద్ పండుగ సందర్భంగా మేదరమెట్ల కొండ వద్ద గల ఈద్గా దగ్గర భక్తిశ్రద్ధలతో ముస్లిం సోదరులు పిల్లలు పెద్దలతో సోదర భావాన్ని పెంపొందించే మానవత్వం త్యాగం మూర్తి భావించే వాతావరణంలో ప్రతి ఒక్కరు ఆ భగవంతుని ఆశీస్సులు పొందాలంటూ దైవ నామస్మరణంతో స్మరించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మత పెద్దలు యువకులు పాల్గొన్నారు.

మాన్యువల్ కౌన్సిలింగ్ కావాలి.. వెబ్ కౌన్సిలింగ్ వద్దు : ఎస్టీయూ

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘాల చర్చల్లో టీచర్లు బదిలీ విషయంలో ఎస్.జి.టి ఉపాధ్యాయులకు మ్యాన్యువల్ కౌన్సిలింగ్ పెడతామని హామీ ఇచ్చిన ప్రభుత్వం శనివారం నుంచి ఈ నెల 10 వరకు మ్యానువల్ కౌన్సిలింగ్ జరుగుతుందని హామీ ఇచ్చిందని ఎస్‌టియు జిల్లా అధ్యక్షులు బడుగు శ్రీనివాస్ అన్నారు.ప్రభుత్వం తన హామీని నిలబెట్టుకోలేక ద్వంద వైఖరిని అవలంబిస్తుందన్నారు. సెకండరి గ్రేడ్ ఉపాధ్యాయులు మ్యాన్యువల్ కౌన్సిలింగ్ కోసం ఎదురుచూస్తున్న తరుణంలో మ్యాన్యువల్ కౌన్సిలింగ్ జరపలేమని వెబ్ కౌన్సిలింగ్ జరుపుతామని ప్రకటించడం శోచనీయమన్నారు. ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ రాష్ట్రంలోని అన్ని మండల విద్యాశాఖ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. నేడు అన్ని జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య ప్రకటన విడుదల చేశారు. బాపట్ల మండల విద్యాశాఖధికారి కార్యాలయం ముందు ఉపాధ్యాయ సంఘాల ఐక్య వేదిక తరపున నిరసనను తెలియచేసి బాపట్ల మండల విద్యాశాఖధికారి ఎస్.నిరంజన్‌కి మెమోరాండం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్‌బి సుభాని, ఉపాధ్యాయవాణి కన్వీనర్ పీవి నాగరాజు, నారాయణ, పి.శివాంజనేయులు, జి.ఉదయ్ శంకర్, సిహెచ్ శ్రీనివాస్, యు.టి.ఎఫ్ సభ్యులు ఎం.సురేష, డి.నన్నూరయ్య, ఏపీ టిఎఫ్ సభ్యులు రమణ, శ్రీనివాసు, రాము తదితరులు పాల్గొన్నారు.

రెడ్‌క్రాస్ బ్లడ్ బ్యాంక్‌కు రాష్ట్రస్థాయి అవార్డు

విశాలాంధ్ర - రేపల్లె : రక్తదానంతో క్షతగాత్రుల ప్రాణాలు కాపాడుతూ రేపల్లె బ్లడ్ బ్యాంకు ద్వారా ప్రాణాపాయములో ఉన్న క్షతగాత్రులకు రక్తదానం చేస్తూ ప్రాణాలను కాపాడుతున్న బ్లడ్ బ్యాంక్ సేవలను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం అవార్డు ప్రకటించిందని బ్లడ్ బ్యాంక్ చైర్మన్ డాక్టర్ వసంతం వీర రాఘవయ్య తెలిపారు. శనివారం పాత్రికేయులతో మాట్లాడుతూ ఎందరో దాతల సహకారంతో 17 సంవత్సరాల క్రితం స్థాపించబడి రేపల్లె ప్రభుత్వ వైద్యశాల ఆవరణలో రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ ఈ ప్రాంతంలో రోగులకు సేవలు అందిస్తు, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సారధ్యంలో గతంలో రక్తదాన శిబిరంలో అంబులెన్స్ ఇప్పించారని, బ్లడ్ బ్యాంక్‌కు కావాల్సిన యంత్ర సామాగ్రిని సమకూర్చారని, ప్రస్తుతం నాట్ కో వారి సహకారంతో రేపల్లె రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్‌ని బ్లడ్ కాంపోనెంట్స్ బ్లడ్ బ్యాంక్,,వారు సుమారు రూ. 60లక్షల ఖర్చుతో తయారుచేయడానికి విశిష్టమైన కృషి చేస్తున్నారు. రేపల్లె, బాపట్ల పట్టణ పరిసర ప్రాంతాల్లో అనేక రక్తదాన శిబిరాలు నిర్వహించి రక్త బ్యాగులు కలెక్ట్ చేస్తున్నామన్నారు. ఈ కృషిలో బాపట్ల జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ నారాయణ బట్టు కృషితో అనేక రక్తదాన శిబిరాలు నిర్వహించామని తెలిపారు. ఈ సందర్భంగా రేపల్లె బ్లడ్ బ్యాంక్‌కి రాష్ట్రస్థాయిలో బ్లడ్ కలెక్షన్లు ద్వితీయ స్థానం వచ్చినదన్నారు.ఈ అవార్డుని ప్రపంచ రక్తదాత దినోత్సవం రోజు జూన్ 14న గుంటూరులో ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ చేతుల మీద అవార్డుని ఇవ్వడం జరుగుతుంది. ఇందుకు విశేష కృషి చేసిన కాలేజీ యాజమాన్యం, ఆయా కాలేజీల యాజమాన్యానికి, ప్రిన్సిపాల్‌కు, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్లు,ఎన్సిసి కోఆర్డినేటర్స్ కృషి కారణంగా అవార్డు రావటం జరిగిందని డాక్టర్ వసంత వీర రాఘవయ్య చెప్పారు.

సత్తా చాటిన తేజస్విన్

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : ఇంటర్ పరీక్షలలో బాపట్ల శ్రీచైతన్య కళాశాల విద్యార్థి తేజస్విన్ అనుకున్న విధంగా మార్కులు సాధించకపోవడంతో బెటర్మెంట్ పరీక్షలు రాశారు. మరల పరీక్షలు రాయగా అనుకున్న లక్ష్యాన్ని సాధించాడు. ఎంపిసి గ్రూపు ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థి నల్లపాటి తేజస్విన్ సాధారణ పరీక్షలు రాయగా 470కి 462 మార్కులు వచ్చాయి. తను అనుకున్న లక్ష్యం నెరవేరకపోవడంతో మరల బెటర్ మెంట్ పరీక్షలు రాయగా 470 మార్కులకు గాను 466 మార్కులు సాధించి కాలేజీ మొదటి స్థానంలో నిలిచాడు.కళాశాల యాజ మాన్యం, అధ్యాపకులు విద్యార్థి తేజస్విన్‌ను అభినందించారు. అదే కళాశాల విద్యార్థి సౌమ్య గతంలో 466 సాధించింది. ప్రస్తుతం ఇద్దరు విద్యార్థులు కళాశాల మొదటి స్థానంలో నిలిచారు.

రైతులకు కరెంటు ఇవ్వాలి

విశాలాంధ్ర - చీరాల : మండలంలోని తోటవారిపాలెం పంచాయతీలోని రైతులను చీరాల వైఎస్ఆర్ రైతు విభాగం అధ్యక్షులు కాపూరి రమణారెడ్డి కలిశారు. ఈ సందర్భంగా రైతులు కరెంటు ఆధారంగా పందిళ్ళపల్లి నుండి కాపూరువారి పాలెం వరకు చీరాల నియోజకవర్గంలో అన్ని ప్రాంతాల్లో పంటలు పండిస్తున్నామని తెలిపారు. కూటమి ప్రభుత్వంలో ఉదయం 9 గంటలకు వ్యవసాయానికి కరెంటు ఇస్తున్నారని ఇసుక ప్రాంతం కావడం వలన ఉదయం 10 గంటలు అయ్యేసరికి పైర్లు వాడి పోతున్నాయన్నారు. ఎండలో బాగా ఇబ్బంది పడుతున్నామన్నారు. స్పందించిన రమణారెడ్డి ప్రభుత్వం రైతులకు ఉదయాన్నే ఆరు గంటలకు కరెంటు ఇవ్వాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

నూతన దంపతులకు ఆశీస్సులు

విశాలాంధ్ర - కర్లపాలెం : మండలంలోని పేరలిపాడు గ్రామానికి చెందిన ఉపసర్పంచ్ కాగిత నాగరాజు సోదరుడు కాగిత నవరాజు ప్రియదర్శిల వివాహం శనివారం జరిగింది. వివాహానికి పలువురు రాజకీయ నాయకులు,అధికారులు,ప్రముఖులు హాజరై నూతన దంపతులకు ఆశీస్సులు అందజేశారు.

రోటరీ క్లబ్ సిమెంట్ బల్లలు వితరణ

విశాలాంధ్ర - అద్దంకి : రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ ఆధ్వర్యంలో శనివారం స్థానిక ప్రకాశం బాలికల ఉన్నత పాఠశాల, మాధవ స్వామి గుడి, దత్త పాదుకా క్షేత్రం, బాల ఆంజనేయస్వామి గుడి,సింగరకొండ కాకతీయ సేవా సత్రం వద్ద ఆరు సిమెంట్ వితరణ చేశారు.పట్టణానికి చెందిన పొట్టి వెంకటశివరావు వారి తల్లిదండ్రుల జ్ఞాప కార్థం బాలలను వితరణ చేశారు. కార్యక్ర మంలో రోటరీ క్లబ్ అధ్యక్షులు చప్పిడి వీరయ్య, కార్యదర్శి చుండూరి మురళి, ట్రెజరర్ మల్లాది శ్రీనివాసరావు, మహమ్మద్ రఫీ, సంధి రెడ్డి శ్రీనివాసరావు, బాచిన పూర్ణచంద్రరావు, అంజాద్ భాష తదితరులు పాల్గొన్నారు.

దానగుణం కలిగిన మానవత్వం గొప్పది

విశాలాంధ్ర - సంతమాగులూరు : మతం ఏదైనా దానగుణం కలిగిన మానవత్వం గొప్పదని ముస్లిం మత బోధకులు పేర్కొన్నారు. శనివారం బక్రీద్ పర్వదినం పురస్కరించుకుని సంతమాగు లూరు మండలం పరిధిలోని ఏల్చూరు, కొమ్మాలపాడు, పుట్టావారిపాలెం, కొప్పరం, కుందుర్రు, మిన్నెకల్లు తదితర ప్రాంతాల్లో వేడుకలు నిర్వహించారు. తొలుత మసీదులలో ప్రార్థనలు చేశారు.ఆ తర్వాత చిన్నపెద్దా అందరూ ప్రత్యేక వాహనాల్లో ఈద్గాల వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా మత ప్రవక్తలు శాంతి సందేశా లను వినిపించారు. రాగద్వేషాలను వదిలేసి మానవతను వ్యాప్తి చేయాలన్నదే బక్రీద్ పండుగ ముఖ్య ఉద్దేశ్యం అని బోధనల ద్వారా స్ఫూర్తినింపారు.అదేవిధంగా త్యాగా నికి ప్రతీకగా ముస్లిలందరూ ఈద్ ఉల్ అద్హా అనే పండుగను బక్రీద్ పేరిట జరుపు కుంటారని చెప్పారు.బక్రీద్ అంటే బకర్ ఈద్ అని అర్థం.బకర్ అంటే మూగజీవి.ఈద్ అంటే పండుగ అని తెలియజేశారు. అనంతరం పేదలకు దానధర్మాలు పేరిట దుస్తులు,ఆహారం అందజేశారు.

భక్తిశ్రద్ధలతో బక్రీద్ వేడుకలు

విశాలాంధ్ర - నిజాంపట్నం : త్యాగానికి ప్రతీకగా జరుపుకునే పవిత్ర బక్రీద్ పండుగ వేడుకలను శనివారం ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. నిజాంపట్నం మండల పరిధిలోని నిజాంపట్నం, దర్వేష్‌పాలెం, ఎక్స్ మిలట్రీ కాలనీ, బావాజీపాలెం, కోమరవోలు, అడవులదీవి తదితర గ్రామాల్లోని ఈద్గాల వద్ద ముస్లింలు ప్రత్యేక నమాజ్ ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ముస్లీం సోదరులు నూతన వస్త్రాలు ధరించి ఉదయాన్నే ఈద్గాల వద్దకు చేరుకుని ప్రత్యేక నమాజ్ ప్రార్థనలు నిర్వహించారు. త్యాగానికి ప్రతీకంగా నిలిచే బక్రీద్ పండుగ విశిష్టతను ముస్లీం మతపెద్దలు, హాఫీజ్ సబ్‌లు సందేశమిచ్చారు. నమాజ్ అనంతరం ముస్లిం సోదరులు ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. స్తోమతకు తగ్గట్టు పేదలకు డబ్బులు, వస్త్రాలు ధానం చేసి మానవత్వం చాటుకున్నారు. అనంతరం ఇళ్లవద్ద పొట్టేళ్లను ఖుర్బాని చేసి పేదలకు పంపిణీ చేశారు. కులమతాలకు అతీతంగా స్నేహితులు, శ్రేయోభిలాషులు, పలువురు ముస్లింలకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు.

కొల్లూరు మండలంలో

విశాలాంధ్ర, కొల్లూరు : బక్రీద్ పర్వదినోత్సవ వేడుకలను కొల్లూరు మండల పరిధిలోని ముస్లిం సోదరులు అత్యంత భక్తి, శ్రద్ధల నడుమ అత్యంత ఘనంగా నిర్వహించుకున్నారు. శనివారం కొల్లూరు మసీదు వద్దకు చేరుకున్న ముస్లింలు ప్రదర్శనగా అల్లా నామస్మరణతో కేటీ కాలనీ మార్గంలో ఉన్న ఈద్గా వద్దకు చేరుకున్నారు. అనంతరం మత ప్రబోధకుల సూచనలను అనుసరిస్తూ ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. ప్రార్థనల అనంతరం ముస్లీం సోదరులు ఆత్మీయ ఆలింగనాలతో భక్రీద్ శుభాకాంక్షలు తెలియజేసుకోవడంతోపాటు, పేదలకు నగదు, దుస్తులు దానం చేశారు. భక్రీద్‌ను పునస్కరించుకొని ముస్లింలు ప్రత్యేక వంటకాలతో పండుగ వాతావరణాన్ని ఆనందంతో గడిపారు.

త్యాగానికి ప్రతీక బక్రీద్

విశాలాంధ్ర - చీరాల రూరల్ : మనలోని త్యాగనిరతిని చాటి చెప్పడానికి ప్రతీకగా బక్రీద్ పండుగ నిలుస్తుందని తెలుగు దేశం పార్టీ యువ నాయకులు మద్దులూరి గౌరీ అమర్‌నాథ్ అన్నారు. చీరాల మండలం సాల్మన్ సెంటర్ గ్రామ పంచాయితీలో ఉన్న నవాబుపేట లోని ఈద్గా మైదానంలో నిర్వహించిన ప్రార్థనా కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక ప్రార్థన నిర్వహించారు. ఆయనకు ముస్లిం పెద్దలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మానవాళిని జాగృతపరిచి, మనలోని త్యాగనిరతిని చాటిచెప్పే పవిత్రమైన ఈ వేడుకను సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ముస్లిం సోదర, సోదరీమణులందరికీ బక్రీద్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సోదరులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

త్యాగానికి ప్రతీక బక్రీద్

విశాలాంధ్ర - పర్చూరు : త్యాగానికి ప్రతీకగా బక్రీద్ పండుగను ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. స్థానిక మార్కెట్ యార్డు ప్రాంగణంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఈద్గా వద్ద, ఇందిరా కాలనీలోని మసీదు వద్ద ఇమామ్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. బక్రీద్ పండుగ ప్రాశస్త్యంలో భాగంగా ఖురాన్లోని త్యాగనిరతిని ఇమామ్ తెలిపారు. ముస్లిం సోదరులు అభినందనలు తెలుపుకున్నారు.

ఘనంగా బక్రీద్ వేడుకలు

విశాలాంధ్ర - అద్దంకి : బక్రీద్ పండుగను శనివారం మండలంలో ఘనంగా జరుపుకు న్నారు. త్యాగానికి ప్రత్యేకగా ముస్లిం సోదరులు బక్రీద్ పేరిట ఈ పండుగను ఘనంగా జరుపు కున్నారు. పట్టణంలో సింగరకొండ రోడ్డులో ఉన్న ఈద్గా వద్ద పెద్ద ఎత్తున ముస్లిం సోదరులు అల్లాకు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మండల వ్యాప్తంగా ఉన్నమసీదులు ఈద్గాల వద్ద అద్దంకి సీఐ సుబ్బరాజు ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

పోటెత్తిన భక్తులు

విశాలాంధ్ర - అద్దంకి : జిల్లాలో పవిత్ర పుణ్య క్షేత్రంగా వెలుగొందుతున్న సింగరకొండ శ్రీప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానానికి శనివారం భక్తులు పోటెత్తారు. విద్యార్థులకు వేసవి సెలవులు ముగుస్తుండడం రైతులు వ్యవసాయ పనులు ప్రారంభిస్తున్న నేపథ్యంలో జిల్లాలో వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున సింగరకొండ శ్రీప్రసన్నాంజనేయ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు పొంగళ్లతో ప్రదక్షిణాలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. దేవస్థానం ప్రాంగణం వాహనాలు భక్తులతో కిటకిటలాడింది. దేవస్థానం ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.

అన్నదానం చేయడం పూర్వజన్మ సుకృతం

విశాలాంధ్ర - చీరాల రూరల్ : మండలంలోని దేవాంగపురి గ్రామ పంచాయతీలో ఉన్న శ్రీభవాని చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు పేదలకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ సజ్జ లీలావతి మాట్లాడుతూ పేదలకు అన్నదానం చేయటం పూర్వజన్మ సుకృత విశేషమన్నారు. ఆకలితో ఉన్న వారి కడుపు నింపడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బట్ట మోహన్‌రావు, డాక్టర్ సజ్జ కమల్నాథ్ కార్తీక్, గుత్తి పరంజ్యోతి, బట్ట బసవేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సింహాచలం మృతికి ఎమ్మెల్యే సంతాపం



విశాలాంధ్ర - చీరాల : మాజీ శాసన సభ్యులు పల్లా సింహాచలం మృతి చెందడం పట్ల చీరాల నియోజకవర్గ శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య సంతాపం ప్రకటించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్ధిస్తూ పల్ల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని ప్రసాదించాలని కోరారు.

త్యాగానికి ప్రతీకగా బక్రీద్

విశాలాంధ్ర - యద్దనపూడి : త్యాగానికి ప్రతీకగా బక్రీద్ పండుగను ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. మండలంలో యద్దనపూడి, అనంతవరం, పూనూరు, గన్నవరం, జాగర్లమూడి, పోలూరు, గ్రామాలలో ముస్లిం సోదరుల పాల్గొన్నారు. ఆయా గ్రామాలలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఈద్గా వద్ద, మసీదు వద్ద ఇమామ్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. బక్రీద్ పండుగ ప్రాశస్త్యంలో భాగంగా ఖురాన్లోని త్యాగనిరతిని ఇమామ్ తెలిపారు. ముస్లిం సోదరులు అభినందనలు తెలుపుకున్నారు.

ప్రభుత్వం మోసపూరిత చర్యలు : ఉపాధ్యాసంఘాలు

విశాలాంధ్ర - రేపల్లె : ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకోకపోవడం మోసపూరిత చర్య అని ఉపాధ్యాయ సంఘాల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదికు ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని ఇటీవల రాష్ట్ర ప్రభుత్వంతో ఉపాధ్యాయ సంఘాలు పలు సమస్యల పరిష్కారం కోసం రెండు దశలుగా జరిగిన చర్చల్లో ఎస్జీటీ టీచర్లకు మాన్యువల్ కౌన్సిలింగ్ నిర్వహిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిందన్నారు. నిన్నటి నుంచి సెకండరీ గ్రేడ్ టీచర్ల వెబ్ కౌన్సిలింగ్ జరిగే విధానాన్ని ప్రభుత్వం ఎమ్మార్సీల ద్వారా టీచర్లకి స్క్రోల్ చేస్తూ వెబ్ కౌన్సిలింగ్ నిర్వహిస్తామనే ధోరణి ప్రదర్శిస్తుందన్నారు. ఇచ్చిన హామీ నిలబెట్టుకోకపోవడం మోసపూరిత చర్య అని నిరసిస్తూ ఉపాధ్యాయులకు ఇచ్చిన ఒప్పందం ప్రకారం సెకండరీ గ్రేడ్ టీచర్లకు మాన్యువల్ కౌన్సిలింగ్ విధానాన్ని అమలు పరచాలన్నారు.

వెబ్ కౌన్సిలింగ్‌లో జరిగిన అన్యాయాన్ని సరి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ శనివారం రేపల్లె పట్టణంలో ఉపాధ్యాయ నిరసన ప్రదర్శన చేశారు. ఈ ప్రదర్శనకు ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక కన్వీనర్లు పి.డి సోషలిజం, గలబా శ్రీనివాసరావు, తేలప్రోలు శ్రీనివాసరావు, గద్దె రవీంద్ర, దోవా రవి, కె.వెంకటరత్నం, చెన్ను నరేంద్ర, బి.పావన కుమారి తదితరులు పాల్గొన్నారు.

శ్రీ ప్రతిభ విద్యార్థుల హవా

విశాలాంధ్ర -ఒంగోలు : అడ్వాన్స్ సప్లిమెంటరీ 2025 ఇంటర్ ఫలితాలలో టాప్ పదిలో నూట ఒక్క మంది శ్రీ ప్రతిభ విద్యార్థులు ఉన్నట్లు శ్రీ ప్రతిభ విద్యాసంస్థల అధినేత నల్లూరి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. జూనియర్ ఇంటర్ ఎంపీసీ విభాగంలో 470 మార్కులు గాను 467 మార్కులతో స్టేట్ రెండవ స్థానాన్ని ఇద్దరు విద్యార్థులు, 466 మార్కులతో స్టేట్ మూడవ స్థానాన్ని ఆరుగురు విద్యార్థులు, 465 మార్కులతో స్టేట్ నాలుగవ స్థానంలో 17 మంది విద్యార్థులు, 464 మార్కులతో స్టేట్ ఐదవ స్థానంలో 22 మంది విద్యార్థులు, 463 మార్కులతో స్టేట్ ఆరవ స్థానంలో 15 మంది విద్యార్థులు, 462 మార్కులతో స్టేట్ ఏడవ స్థానంలో 9 మంది విద్యార్థులు, 461 మార్కులతో స్టేట్ ఎనిమిదవ స్థానంలో 13 మంది విద్యార్థులు, 460 మార్కులతో స్టేట్ 9వ స్థానంలో పది మంది విద్యార్థులు, 459 మార్కులతో స్టేట్ 10వ స్థానంలో పదిమంది విద్యార్థులు ఉన్నట్లు పేర్కొన్నారు. అలాగే బైపిసి విభాగంలో 440 మార్కులకు గాను 435 మార్కులతో స్టేట్ మూడో స్థానంలో ఇద్దరు విద్యార్థులు, 434 మార్కులతో స్టేట్ నాలుగో స్థానంలో ఇద్దరు విద్యార్థులు నిలిచారన్నారు. ఫలితాలు సాధించిన విద్యార్థి విద్యార్థులకు, కృషి చేసిన అధ్యాపక అధ్యాపక ఇతర సిబ్బందికి, విద్యా సంస్థల చైర్మన్ నల్లూరి వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్ నల్లూరి సీతా రామాంజనేయులు, సీఈవో జయప్రకాష్ నారాయణ తదితరులు అభినందించారు.

శ్రీ వివేకానంద విద్యార్థినీ అత్యుత్తమ ర్యాంక్

విశాలాంధ్ర - పొదిలి : శనివారం ప్రకటించిన ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షా ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ మార్కులు సాధించిన పొదిలి శ్రీ వివేకానంద విద్యార్థిని మహమ్మద్ తహేర ఫాతిమా బైపిసి విభాగంలో 440 మార్కులకు గాను 437 మార్కులు సాధించి శ్రీ వివేకానంద జూనియర్ కాలేజీ ప్రతిభను చాటినందుకు శనివారం శ్రీవివేకానంద కాలేజీ ప్రాంగణం లో కళాశాల యాజమాన్యం కేవీ రమణారెడ్డి, వై వెంకటేశ్వరరావు ప్రిన్సిపాల్‌లు భవనం శ్రీనివాసరెడ్డి, మేడా కుమార్, అధ్యాపకులు,అధ్యాపకేతర సిబ్బంది పిల్లలతో కలిసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా యాజమాన్యం మాట్లాడుతూ రాబోయే రోజులలో తమ విద్యార్థులు మరింత ప్రతిభా పాటవాలు ప్రదర్శించే స్థాయిలో అన్ని జాగ్రత్తలు తీసుకుని మంచి మార్కులు సాధించే దిశగా అడుగులు వేస్తున్నట్లు తెలిపారు. అంతేకాక ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ప్రతిభా అవార్డులలో తమ విద్యార్థిని రబ్బానీ ముస్కాన్ ఉండటం తమకెంతో గర్వకారణంగా ఉందని వారు అన్నారు.

యామిని శర్మను మర్యాదపూర్వకంగా కలిసిన ఉమ్మడిశెట్టి

విశాలాంధ్ర-పామూరు రూరల్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిజెపి అధికారి ప్రతినిధి యామిని శర్మ ను ఒంగోలు లోని ప్రియదర్శిని ఎల్ ఎల్ బి కళాశాల లో బిజెపి మండల అధ్యక్షులు ఉమ్మడిశెట్టి శ్రీను శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా యామిని శర్మకు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం జూన్ 11 నుండి 14 వరకు భారతీయ జనతా పార్టీ 11 సంవత్సరాల విజయో త్సవ జరిగే కార్యక్రమాల గురించి చర్చించుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మాజీ మండల అధ్యక్షుడు సుబ్బయ్య, ఉపాధ్యక్షులు శ్రీనివాసులు రెడ్డి, హజరత్ తదితరులు పాల్గొన్నారు.

యారవకు ఆంజనేయ స్వామి వార్షికోత్సవ ఆహ్వానం

విశాలాంధ్ర-పామూరు రూరల్ : పీసీపల్లి మండలం పెద్ద ఇర్లపాడు గ్రామం రాయల్ నగర్‌లో అంగరంగ వైభవంగా జరిగే శ్రీశ్రీశ్రీ అభయ ఆంజనేయస్వామి తృతీయ వార్షికోత్సవం ఆహ్వాన పత్రికను కనిగిరి ఏఎంసీ చైర్మన్ యారవ రమా శ్రీనివాసులకు పామూరు లోని క్యాంపు కార్యాలయంలో ఆలయకమిటీ సభ్యులు శనివారం అందజేసి ఆహ్వానించారు. యారవ రమా శ్రీనివాసులు మాట్లాడుతూ తప్పకుండా వస్తానని ఆలయ కమిటీ సభ్యులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పిడుగు శ్రీనివాసులు, వాయినేని రాఘవ, మాదసు రమేష్ ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే ఉగ్ర

విశాలాంధ్ర - కనిగిరి : కనిగిరి నియోజకవర్గం ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి శనివారం మండల పరిధిలోని పలు వివాహ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మండల పరిధిలోని చిర్లదిన్నె గ్రామంలోని కోపర్తి భీమయ్య కుమారుడి వివాహ వేడుకలో అలాగే మండలం పరిధిలోని గురువాజీపేట గ్రామంలోని గంగవరపు వెంకటేశ్వర్లు కుమార్తె వివాహ వేడుకలలో కనిగిరి నియోజకవర్గ ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలలో టీడీపీ నాయకులు అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వైభవంగా అమ్మవారి సంబరాలు

విశాలాంధ్ర - వేటపాలెం : ఈనెల 10న రామన్నపేట పంచాయితీ పరిధిలో వేంచేసియున్న శ్రీ కనక నాగవరపమ్మ తిరునాల సందర్భంగా వేటపాలెం మండలంలోని నాయనపల్లి చుండూరులంప గ్రామస్తులు శనివారం దేవర ఇంటి వద్ద పూజలు నిర్వహించి సంబరాలు ప్రారంభించినట్లు పెద్ద సెట్టు చుండూరు వెంకటేశ్వర్లు, పొగడదండ శ్రీనివాసరావు, బాణాల సాంబశివరావు, సోమిశెట్టి శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా ఉదయం పోతురాజు స్వామి వారికి బోనం సమర్పించినట్లు శ్రీ పోలేరమ్మ అమ్మవారికి మొక్కులు చెల్లించినట్లు వారు తెలిపారు. మధ్యాహ్నం మూడు గంటల నుండి మహాలక్ష్మి అమ్మవారికి అంకమ్మ తల్లికి, ముత్యాలమ్మ తల్లికి,పసుపు, కుంకుమలు, వడపప్పు, పానకాలు, నైవేద్యం చెల్లించారు. ఈ సందర్భంగా మేడ తాళాలతో కనకతప్పెట్లతో కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు బాణాల పెద్దన్న, పొగడ దండ వెంకటేశ్వర్లు, చుండూరి సుబ్బయ్య, గంటా వెంకటేశ్వర్లు చుండూరు మస్తాన్‌రావు,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు.

మున్సిపల్ ఉపాధ్యాయుల పదోన్నతులపై సందిగ్ధత తొలగించాలి

విశాలాంధ్ర-చిలకలూరిపేట : ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని మున్సిపల్ పాఠశాలల సంబంధించి స్కూల్ అసిస్టెంట్స్ ప్రేమరీ స్కూల్స్ హెచ్ఎం పదోన్నతుల విషయంలో ఏర్పడిన సందిగ్ధతను తొలగించాలని ఎస్టీయూ, యూటీఎఫ్ సంఘాల నాయకులు ఉమ్మడి జిల్లా విద్యాశాఖ అధికారి రేణు కను శనివారం కోరారు. ఈ మేరకు ఆమె కార్యాల యంలో కలిసిన నాయకులు మంజూరు కాబడిన పోస్టులు, ప్రస్తుతం చూపించిన ఖాళీలు, డీఎస్సీకి చూపించబడిన ఖాళీలు అన్ని వివరాలను తెలియ జేశారు. ఇంకా పెండింగ్‌లో ఉండి ఇవ్వాల్సిన పదోన్నతులు ఇవ్వాలని కోరారు. జిల్లా విద్యాశాఖ అధికారి స్పందిస్తూ పాఠశాలల వారీగా వివరాలు సేకరించి కచ్చితంగా ఇవ్వాలని సంబంధిత అధికా రులకు ఆదేశించారు. సీనియర్ లిస్టులో ఉన్నటు వంటి ఉపాధ్యాయులకు సమాచారం అందించి ఉపా ధ్యాయుల సర్టిఫికెట్ వెరిఫికేషన్ చేసి, వెంటనే వారికి కూడా పదోన్న తులు ఈ రోజుల్లోగా పూర్తి చేయాలని ఆదేశించారు. పాఠశాలలకు, ఉపాధ్యాయులకు విద్యా ర్థులకు ఎటువంటి నష్టం రాకుండా చర్యలు చేపట్టాలని కోరారు. ఉపాధ్యాయ సంఘాల కోరిక మేరకు మరొక పది మంది ఉపాధ్యాయులకు మేలు కలుగు తుందని, సమస్యను డీఈఓ దృష్టికి తీసు కుని రాగానే స్పందించినందుకు జిల్లా విద్యాశాఖ అధికారికి ఉపా ధ్యాయ సంఘాల ఐక్యవేదిక తరఫున కృత జ్ఞతలు తెలిపారు. జిల్లా అధ్యక్షులు డి.పెదబాబు, ఎస్టీయూ రాష్ట్ర డైరీ కన్వీనర్ పోటు శ్రీనివాసరావు, యూటీఎఫ్ పల్నాడు జిల్లా అధ్యక్షులు కె.శ్రీనివా సరెడ్డి, కార్యదర్శి కె.తిరుపతి స్వామి ఎస్టీయూ పల్నాడు జిల్లా కార్యదర్శి వి.అక్కయ్య, కోటేశ్వరరావు, విజయ పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షా ఫలితాలలో శ్రీ హర్షిణి విద్యార్థుల విజయకేతనం

విశాలాంధ్ర-ఒంగోలు : ఇంటర్ ప్రథమ సంవత్సర ఇంప్రూవ్ మెంట్ పరీక్షా ఫలితాలలో శ్రీ హర్షిణి జూనియర్ కళాశాల విద్యార్థులు విజయకేతనం కొనసాగించారు. జూనియర్ ఇంటర్ ఎంపీసీ విభాగం నందు పి.లక్ష్మీనారాయణ , బట్టు తేజ మరియు బత్తుల ధరణి 470 మార్కులకు 466 మార్కులతో ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. జూనియర్ బైపిసి నందు జి.ఉజ్వల హర్షిణి 440 మార్కులు లకు గాను 433 మార్కులతో ప్రథమ స్థానం పొందినది. ఎంఈసి విభాగం నందు ఎన్. మహేష్ 500 మార్కులకు 467 మార్కులు, సీఈసీ విభాగం నందు కె.వి పావని గ్రీష్మ 500 మార్కులకు 465 మార్కులు సాధించి ప్రథమ స్థానం పొందారు. జూనియర్ ఇంటర్ నందు 465 పైగా మార్కులను 26 మంది, 460 పైగా మార్కులను 64 మంది మరియు 400 పైగా మార్కులను 329 మంది విద్యార్థులు పొందారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని కాలేజీలో జరిగిన అభినందన కార్యక్రమంలో కళాశాల చైర్మన్ గోరంట్ల రవికుమార్, సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ గోరంట్ల కవిత,మరియు కళాశాలల డీన్ దాది ఆంజనేయులు, అకడమిక్ డీన్ కరణం నారాయణ,ప్రిన్సిపాల్స్ దివి రమేష్, ఎం. ఏడుకొండలు,ఎ ఒ నంబూరి శ్రీనివాసరావు మరియు అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులను అభినందించారు.

ప్రతిభా అవార్డుకు ఆరుగురు విద్యార్థుల ఎంపిక

విశాలాంధ్ర-దొనకొండ: 10వ తరగతి విద్యార్థులను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకమైన ప్రతిభా అవార్డుకు ఎంపిక చేసి రూ.20 వేల నగదు, సర్టిఫికెట్లను అందిస్తుంది. ఈ ఏడాది మండలంలో మొత్తం ఆరుగురు విద్యార్థులు ఈ అవార్డుకు ఎంపికయ్యారు. తెల్లబాడు జడ్పీ పాఠశాలలో రేపూడి సౌమ్య బ్లెస్సీ, విశ్వభారతీ విద్యాలయం విద్యార్థులు నలదిమ్ము వెంకట సుబ్బారెడ్డి, పిచ్చాల నందిని, బుక్కే మహేశ్వరనాయక్, కందె వెంకట సుధీర్, షేక్.మహమ్మద్ షా అల్‌హక్ ఎంపికైనట్లు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తెలిపారు. వారిని ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

ఘనంగా బక్రీద్ వేడుక

విశాలాంధ్ర-దొనకొండ: మండలంలోని ముస్లిం సోదరులు శనివారం బక్రీద్ పండగ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. స్థానిక ఈద్గా వద్ద ముస్లిం సోదరులు ఐక్యంగా ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఒకరినొకరు ఆలింగనం చేసుకుని పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం పేదలకు దానధర్మాలు చేశారు. నూతన దుస్తులు ధరించిన చిన్నారులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

బక్రీద్ పర్వదినంలో ఎమ్మెల్యే బూచేపల్లి

విశాలాంధ్ర-దొనకొండ: మండలంలోని మల్లంపేట గ్రామంలో వైసీపీ సీనియర్ నాయకుడు దూదేకుల నాసర్ బక్రీద్ పండగ సందర్భంగా ఆహ్వానం మేరకు దర్శి ఎమ్మెల్యే, వైసీపీ జిల్లా అధ్యక్షులు డా.బూచేపల్లి శివప్రసాదరెడ్డి తేనీటి విందులో పాల్గొన్నారు. పండగ శుభాకాంక్షలు ఆయా కుటుంబాలకు బూచేపల్లి తెలియజేశారు. అనంతరం బత్తుల శ్రీను కుమారుడు వివాహం సందర్భంగా వరుడు సురేష్‌ను అక్షింతలతో ఆశీస్సులు అందజేశారు. ఆయన వెంట మండల కన్వీనర్ కాకర్ల క్రిష్ణారెడ్డి, ఎంపీపీ బోరిగొర్ల ఉషామురళీ, నాయకులు కాలూరి రమణయ్య, ముడమంచు చిన్న మునసలయ్య, గుమ్మా ఆదినారాయణ, డి.ఇస్మాయేల్, కిన్నెర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

హిందూ ముస్లింల ఐక్యతతో ఈద్గా నిర్మాణం

- స్థలం సమకూర్చిన మస్తాన్ వలి
- రూ.2.50 లక్షల విరాళం ఇచ్చిన సన్నెబోయిన వెంకటేశ్వర్లు
- దాతలను సత్కరించిన ముస్లిం కమిటీ పెద్దలు

విశాలాంధ్ర - సంతమాగులూరు : ముస్లిం సోదరులకు పవిత్రమైన ఈద్గా నిర్మాణంలో ఓ ముస్లిం వ్యక్తి స్థలం ఇవ్వగా,నిర్మాణం కోసం హిందూ సామాజికవర్గానికి చెందిన ఒకరు ఆర్థిక చేయూత నిచ్చారు. హిందూముస్లింల ఐక్యతకు ఇదొక నిదర్శనమని వారిరువురు నిరూపించారు.తన మతాన్ని ప్రేమిస్తూ ఇతరుల మతాలను గౌరవిస్తూ తనకు చేతనైనంతలో చేయూత ఇవ్వడానికి ముందుకు వచ్చిన సంతమాగులూరు మండలం పుట్టావారిపాలెంకి చెందిన దాత సన్నెబోయిన వెంకటేశ్వర్లుపై గ్రామస్థులు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు.అంతేకాకుండా ముస్లింల ఈద్గా నిర్మాణం కల సాకారం చేసిన వెంకటేశ్వర్లు దాతృత్వానికి కమిటీ సభ్యులు ఫుల్ ఖుషీ అవుతున్నారు. వివరాల్లోకి వెళితే పుట్టావారిపాలెం సర్పంచ్ సన్నెబోయిన గురుయాదవ్ తండ్రి వెంకటేశ్వర్లు ఆ గ్రామంలోని ముస్లింలు రంజాన్,బక్రీద్ వంటి పండుగల సందర్భాల్లో ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేయడం అనాదిగా వస్తున్న సంప్రదాయం,అయితే అందుకు అనువైన స్థలం,ఈద్గా లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. ఈనేపథ్యంలో ముస్లింల సామాజిక వర్గానికి చెందిన షేక్ మస్తాన్ వలి, సుఫియా దంపతులు స్థలం ఇచ్చేందుకు ముందుకు వచ్చారు.ఇక ఈద్గా నిర్మాణం కోసం ముస్లిం కమిటీ పెద్దలు సమాలోచనలో పడ్డారు. ఆ విషయం తెలుసుకున్న సర్పంచ్ తండ్రి వెంకటేశ్వర్లు ఈద్గా నిర్మాణానికి ఆర్థిక సాయం అందించేందుకు ముందుకు వచ్చారు.అనుకున్నదే తడవుగా రూ. 2.50లక్షలు తన సొంత నిధులతో ఈద్గాను నిర్మించి,అన్ని హంగులతో బక్రీద్ పండుగకు సిద్ధం చేశారు.

దాతల దాతృత్వానికి చిరుసత్కారం :

ఈద్గాకు స్థలం ఇచ్చిన మస్తాన్ వలి,సుఫియా దంపతులు,సర్పంచ్ గురుయాదవ్ ఆయన తండ్రి వెంకటేశ్వర్లు దాతృత్వానికి ముస్లిం కమిటీ పెద్దలు ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేశారు.శనివారం బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని సర్పంచ్,ఉప సర్పంచ్ షేక్ మాబుసైదా,మాజీ ఎంపీపీ సన్నెబోయిన ఏడుకొండలు,దాతలు ప్రార్థనల్లో పాల్గొన్నారు.అనంతరం కమిటీ వారి ఆధ్వర్యంలో దాతలకు శాలువాలతో చిరుసత్కారం చేశారు.ఈ సందర్భంగా దాత వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ముస్లిం సోదరుల పట్ల అభిమానంతో, వారితో తనకున్న స్నేహపూర్వక సంబంధంతోనే ఈద్గా నిర్మాణానికి నావంతు సహాయ సహకారాలు అందిచానని తెలిపారు

ఎస్సీ,ఎస్టీల సంక్షేమంపై కూటమి కులవివక్ష

విశాలాంధ్ర - కొరిశపాడు : ఎస్సీ,ఎస్టీ సంక్షేమంపై కూటమి ప్రభుత్వం కులవివక్ష చూపిస్తుందని దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్రరావు ధ్వజమెత్తారు. శనివారం కొరిశపాడు తహసీల్దార్ కార్యాలయం వద్ద స్థానిక దళితులతో కలిసి ప్రజా గళం పేరుతో కూటమి పార్టీల ఉమ్మడి మేనిఫెస్టో మీద నీలం నాగేంద్రరావు ధ్వజమెత్తారు. తాము అధికారంలోకి వస్తే ఎస్సీ, ఎస్టీలకు 50 ఏళ్లకే పెన్షన్ మంజూరు చేస్తామని ఇచ్చిన హామీ ప్రకారం ఒకరికి కూడా పింఛను మంజూరు చేయలేదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సంబంధిత జీవో విడుదల చేయలేదన్నారు. అలాగే సబ్ ప్లాన్ నిధులు ఎస్సీ,ఎస్టీల అభివృద్ధికి ఖర్చు చేస్తామని చెప్పి సబ్ ప్లాన్ నిధులు సమీక్ష కూడా రాష్ట్ర ప్రభుత్వం ఇంతవరకు చేయలేదన్నారు. ఎస్సీ,ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను కూటమి ప్రభుత్వం ఇతర కులాల అభివృద్ధికి దారి మళ్లిస్తుందన్నారు. జగన్ ప్రభుత్వం రద్దు చేసిన ఎస్సీ,ఎస్టీ సంక్షేమ పథకాలను పునరిద్ధరిస్తామని ఎన్నికల మానిఫెస్టోలో చెప్పి సంవత్సరమైనా ఎస్సీ,ఎస్టీ సంక్షేమ పథకాల అమలకు నిధులు మంజూరు చేయకుండా ఎస్సీ,ఎస్టీల నోరు కొడుతుం దన్నారు. డీఎస్సీ నోటిఫికేషన్ నిరుద్యోగుల కోసం ప్రకటించిన కూటమి ప్రభుత్వం ఎస్సీ,ఎస్టీ బ్యాక్ లాగ్ పోస్టుల నోటిఫికేషన్ మాత్రం నేటికీ ఇవ్వలేదన్నారు.అలాగే గత సంవత్సరం డిసెంబర్ 24వ తేదీన మాల,మాదిగ రెల్లి కులాలకు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రూ.341 కోట్ల మంజూరు చేసినట్టు ఉత్తర్వులు ఇచ్చారే కానీ ఆర్థిక సంవత్సరం2024-2025 మార్చితో ముగిసిన మూడు కులాలకు ఒక రూపాయి కూడా సబ్సిడీ రుణాలు ఇవ్వలేదన్నారు. 2024-2025 ఆర్థిక సంవత్సరానికి బీసీ కార్పొరేషన్ ద్వారా బీసీలతో పాటు ఈడబ్ల్యూఎస్ పేరుతో తమ పార్టీకి చెందిన అగ్రకుల వారికి వందల కోట్ల రూపాయలు ఈ సంవత్సరం ఏప్రిల్ 11 పూలే జయంతి రోజున పంచి పెట్టారన్నారు. ఎస్సీ ఎస్టీల సంక్షేమానికి సబ్సిడీ రుణాలకు రూపాయి కూడా మంజూరు చేయని తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి కూటమి ప్రభుత్వం బీసీ కార్పొరేషన్ ద్వారా కాపులకు అగ్రకులాలకు తమ పార్టీ వారికి సబ్సిడీ రుణాలు ఇవ్వడం కాకులను కొట్టి గద్దలకు వేయడమే అని విమర్శించారు.మళ్లీ ఈ సంవత్సరం 2025-2026 యాక్షన్ ప్లాన్ల పేరుతో బీసీలకు అగ్రకులాలకు 60 సంవత్సరాల వయసు నిర్ణయిస్తూ ఎస్సీ,ఎస్టీలకు మాత్రం పదేళ్లు తగ్గించి 50 ఏళ్లుగా సబ్సిడీ రుణాల మంజూరు వయసు నిర్ణయించడం ఎస్సీ,ఎస్టీలపై కూటమి ప్రభుత్వ ఆర్థిక నుంచి వేతకు నిదర్శనం అన్నారు.ఈ సంవత్సర కాలంలో ఎస్సీ,ఎస్టీ నిరుద్యోగులకు బ్యాంకులతో సంబంధం లేకుండా కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసే ఎన్ఎస్ఎఫ్డిసి ద్వారా ఇచ్చే ఇన్నోవా కార్లు,ట్రాక్టర్లు లాంటి రుణాలు కూడా దిక్కులేదు ఆక్షేపించారు. చివరాఖరికి కేంద్ర ప్రభుత్వం తన వాటాగా సగం మంజూరు చేసే ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో బాధితులకు ఇచ్చే రిలీఫ్ కూడా సుమారు రూ.90 కోట్లు రాష్ట్రానికి సంవత్సరం నుండి రాలేదన్నారు. ఎస్సీ,ఎస్టీల హత్యలు హత్యాచారాలు జరిగిన రాష్ట్ర ప్రభుత్వం రిలీఫ్ ఇచ్చే పరిస్థితుల్లో లేదు అని నీలం నాగేంద్రరావు కూటమి ప్రభుత్వ ఏడాది పాలనపై ధ్వజమెత్తారు.ఈ కార్యక్రమం లో మాల మహానాడు అధ్యక్ష కార్యదర్శులు అంజయ్య, కాకుమాని రవి,దళిత వేదిక కన్వీనర్ కసుకుర్తి ఆమెన్‌రాజు, నల్లమల శ్రీనివాసరావు,యోగయ్య పాల్గొన్నారు.

రైతులకు ఆసరాగా నిలిచిన ఎమ్మెల్యే: నల్లని

విశాలాంధ్ర - యద్దనపూడి : పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు బర్లీ పొగాకు రైతులకు ఆసరాగా నిలిచారని మండల టిడిపి అధ్యక్షులు నల్లని రంగయ్య చౌదరి అన్నారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ నాయకులు రైతులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, నల్లబర్లీ పొగాకు రైతుల సమస్యలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి, సమస్యను వివరించారని, ఒకపక్క రైతుల్లో ధైర్యం నింపుతూ పొగాకు కొనుగోలుకు కృషి చేస్తున్నారని, పర్చూరు, మార్టూరు,ఇంకొల్లు,మార్కెట్ యార్డుల ద్వారా నల్లబర్లీ పొగాకు కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసి రాష్ట్ర ప్రభుత్వం మార్క్‌ఫెడ్ ద్వారా తొలి కొనుగోలుకు శ్రీకారం చుట్టారన్నారు. పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి కృషి ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకొని ఎట్టకేలకు నల్లబర్లీ కొనుగోలుకు చర్యలు చేపట్టిందన్నారు.ప్రభుత్వం ఈనెల 14,15 తేదీల నుంచి మార్క్ ఫెడ్ ద్వారా అన్నిచోట్ల ఒకేరోజు కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని నిర్ణయించినప్పటికీ పొగాకు కొనుగోలుకు కృషి చేసినందుకు యద్దనపూడి మండల రైతులు నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. శనివారం నుంచి కొనుగోలు 12000 చొప్పున ప్రారంభించారని, వారికీ ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కనపర్తి నాగేశ్వరరావు,గుదే తారక రామారావు,రాయపాటి సీతయ్య,కోయ సతీష్,కొరిటాల వంశీకృష్ణ,వజ్జా సుబ్బరామయ్య,కోయ శరత్,సింగ్ చంద్రశేఖర్,కర్లపూడి నారాయణస్వామి,సింగ్ చంద్రశేఖర్,దొడ్డ అప్పారావు,దొడ్డ మహి శ్రీనివాస్,వంకాయలపాటి సుబ్బారావు,ఈరపనేని వాసు,వరదబాబు,దరువూరి వీరయ్య చౌదరి,సూరిశెట్టి శ్రీనివాసరావు,షేక్ బాజీ,కొండల రాయుడు,సతీష్,గుండు వీరశంకర్,గుండు గోపికృష్ణ,నిమ్మల సాంబశివరావు,పోపూరి హనుమంతరావు,పోపూరి సాంబశివరావు,నర్రా చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

వరుడుని ఆశీర్వదించిన ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి

విశాలాంధ్ర -సి ఎస్ పురం : మండలంలోని వెంకటాయచెరువు గ్రామానికి చెందిన టీడీపి నాయకులు బంక మాలకొండయ్య కుమారుడి వివాహానికి కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పెళ్లి కుమారుని ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో టీడిపి నాయకులు ఆవుల మహా లక్ష్మయ్య కోనంకి వెంకట కొండయ్య బంక మాలకొం దయ్య తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

11న వైఎస్ జగన్ పొదిలి పర్యటన

విశాలాంధ్ర - పొదిలి : వైఎస్ఆర్సిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రైతుల కొరకు ఈనెల 11న పొదిలి పర్యటన ఖరారు అయినట్లు జిల్లా పార్టీ అధ్యక్షుడు దర్శి ఎమ్మెల్యే భూచేపల్లి శివ ప్రసాద్‌రెడ్డి దర్శి రోడ్డులో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ ప్రాంగణంలో తెలిపారు. శనివారం పొదిలికి వచ్చిన వైఎస్ఆర్సిపి ప్రోగ్రాం కోఆర్డినేటర్ తలశిల రఘురాం పార్టీ జిల్లా అధ్యక్షుడు దర్శి ఎమ్మెల్యే భూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి ,అన్నారాంబాబు తనయుడు కృష్ణ చైతన్య లు హెలిపాడ్ పనులను పరిశీలించారు. ఆయన వెంట వైకాపా నాయకులు పాల్గొన్నారు.

అక్షర విద్యార్థుల ప్రభంజనం

విశాలాంధ్ర-పామూరు రూరల్ : అక్షర విద్యార్థుల మార్కుల ప్రభంజనం సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలియజేసిన కాలేజీ అని ఆ విద్యాసంస్థ కరస్పాండెంట్ మరియు ప్రిన్సిపాల్ కదిరి రంగారావు అన్నారు. ఇంటర్మీడియట్ ప్రథమ, ఫలితాలలో అత్యుత్తమ ర్యాంకులను సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు శనివారం విడుదలైన జూనియర్ ఇంప్రూవ్‌మెంట్ పరీక్ష ఫలితాలలో సాధించిన విద్యార్థులు రాష్ట్ర రెండవ ర్యాంక్ సాధించిన విద్యార్థి నల్లబోతుల లక్ష్మీ ప్రణవి 467 /470 మితికల ప్రవీణ 465/470, కదిరి పూజిత 465/470, పోతల నాగమణి 465/470, కే అంజన్ సాయికుమార్ 464/470 రాష్ట్ర మరియు జిల్లాస్థాయి టాపర్ గా నిలిచారు . విద్యార్థులకు కదిరి రంగారావు విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

వ్యక్తి అనుమానాస్పద మృతి

విశాలాంధ్ర - బాపట్ల రూరల్ : మండలంలోని కొండబోట్లవారిపాలెంలో వ్యక్తి అనుమానాస్పదంగా మృతి చెందిన ఘటన శనివారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన నామన ఆదినారాయణ మృతి చెందాడని పోలీసులకు ఫిర్యాదు అందటంతో బాపట్ల రూరల్ పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. కొన్ని రోజుల నుంచి ఆస్తి తగాదాల విషయమై గొడవలు జరుగుతున్నట్లు సమా చారం. ఆదినారాయణ మృతిపై కుటుంబ సభ్యులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.బాపట్ల రూరల్ ఎస్సై శ్రీనివాసరావు,వీఆర్ఓ రామకృష్ణ పరిశీలించి వివరాల నమోదు చేసుకున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసినట్లు రూరల్ పోలీసులు తెలిపారు.